# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 06 సెప్టెంబర్ 2024

Digital Edition


# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ

## ఏఐ రంగంలో రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజా గొంతుక డెస్క్**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ విస్తరణకు హైదరాబాద్ నగరమే కేంద్ర బిందువుగా ఉంటుందని, దేశంలో మరే ఇతర నగరం అందుకు సన్నద్ధం కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నాస్కామ్ సహకారంతో తెలంగాణ ఏఐ మిషన్, టి ఏఐఎం వంటి ప్రణాళికలకు తోడు కొత్తగా నిర్మించబోయే ఏఐ హబ్ (ఏఐ సిటీ) ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఒక తిరుగులేని నగరంగా వెలుగొందటం ఖాయమని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా రెండు రోజులపాటు జరిగే ప్రతిష్టాత్మకమైన ఏఐ గ్లోబల్ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణ ఏఐ రోడ్ మ్యాప్ ను, ఏఐ సిటీ నమూనాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో మార్పులు అసాధ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగంలో కొత్త విప్లవాలు పుట్టుకొచ్చిన ప్రతిసారి వాటి భవిష్యత్తును అంచనా వేయడంలో తడబాట్లు జరిగాయని, ప్రస్తుత ఏఐ విప్లవం విషయంలోనూ అదే జరుగుతోందని, మార్పుకు సిద్ధంగా ఉంటేనే ముందుకు వెళ్లగలమని చెప్పారు. ప్రస్తుతం ఏఐ విప్లవం కొనసాగుతోందని, ఆ రంగంలో అపారంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు హైదరాబాద్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఏఐ రంగంలో రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామన్నారు. అందుకు ఏఐ నిపుణులతో కలిసి ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పారు. హైదరాబాద్ ను ఏఐ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగానే గ్లోబల్ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తోన్న ఏఐ హబ్ లో ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీలన్నీ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, టెక్ రంగానికి చెందిన ప్రముఖులు, ఏఐ నిపుణులు పాల్గొన్నారు.




# తెలుగు చిత్ర పరిశ్రమ సహాయం

**ప్రజా గొంతుక డెస్క్**



తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం తెలుగు చిత్ర పరిశ్రమ కీలక నిర్ణయం తీసుకుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బందులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వెల్లడించింది.కమిటీ ఇచ్చే సమాచారం మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొంది. అన్ని థియేటర్ల వద్ద విరాళాలు, వస్తువుల సేకరణ కోసం సెంటర్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు, ఫిల్మ్ ఛాంబర్తోపాటు పలువురు నిర్మాతలు వ్యక్తిగతంగా విరాళాలు ప్రకటించారు. బాధితుల సహాయార్థం రెండు రాష్ట్రాలకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ చెరో రూ.25 లక్షలు, తెలుగు నిర్మాతల మండలి చెరో రూ. 10 లక్షలు, ఫిల్మ్ ఫెడరేషన్ ఇరు రాష్ట్రాలకు కలిపి రూ.5 లక్షల విరాళం ఇస్తున్నట్టు తెలిపాయి. దగ్గుబాటి కుటుంబం తరుపున ఇరు రాష్ట్రాలకు నిర్మాత సురేశ్ బాబు రూ. కోటి, దిల్ రాజు ఇరు రాష్ట్రాలకు చెరో రూ.25 లక్షల విరాళం ప్రకటించారు.

# రైతులకు ఉచితంగా సోలార్ పవర్

**ప్రజా గొంతుక డెస్క్**



రైతులకు ఉచితంగా సోలార్ పవర్ పంప్సెట్లను పంపిణీ చేసి, సౌర విద్యుత్ వినియోగించేలా వారిని ప్రోత్సహించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. తన సొంత గ్రామం కొండారెడ్డి పల్లెను పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. సోలార్ పవర్తో వచ్చే విద్యుత్ను రైతు పంప్సెట్లకు వాడుకోగా మిగిలే విద్యుత్తో వారికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.బుధవా రం జూబ్లీహిల్స్లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఒక బిజినెస్ హబా మారబోతోందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యు త్ అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందుకు గాను ఐటీ, పరిశ్రమల శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# శభాష్ సోనుసూద్





**ప్రజా గొంతుక డెస్క్**

తెలుగు రాష్ట్రాలను వరదలు అతలాకుతలం చేస్తున్న వేళ సినిమా రంగానికి చెందిన వారు ఎందరో తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే సోనూసూద్ సైతం తెలుగు రాష్ట్రాల కోసం ముందుకొచ్చారు.వరద బాధితుల కోసం ఆహారం, నీరు, మెడిసన్స్ అందిస్తున్నట్లు చెప్పారు. సోనూసూద్ సాయం చేయడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలని ఉన్న ఆయన నిబద్ధతను కొనియాడారు. సోనూసూద్ సాయం ప్రజలకు ఓదార్పునిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.భారీ వర్షాలు, వరదలతో తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగింది. వేల సంఖ్యలో వరదల్లో చిక్కుకుపోయారు. బాధిత కుటుంబాలను కాపాడేందుకు చిక్కుకున్న వారికి ఆహారం అందించేందుకు ప్రముఖులు తోచిన విధంగా విరాళాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ నటుడు సోనూసూద్ తెలుగు రాష్ట్రాలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మంచినీరు, ఆహారం, మెడికల్ కిట్స్ అందివ్వడంతో పాటు పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసేందుకు సోనూసూద్ టీం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్లో పోస్ట్ చేశారు. తెలుగు రాష్ట్రాలు వరదలతో యుద్ధం చేస్తున్నాయని, ఇలాంటి సమయంలో వారికి తాము అండగా ఉంటామని సోనూసూద్ వీడియోలో పేర్కొన్నారు. సాయం కోరుకునే వారు సోనూసూద్ చారిటీ ఫౌండేషన్ ఈ మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. మెయిల్లో సంప్రదించాలన్నారు.

# విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్

**ప్రజా గొంతుక డెస్క్**



హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అవార్డులు ప్రదానం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్యను, గురువులను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందుకే కాంగ్రెస్




ప్రభుత్వం రావడంతోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. మరో 6 వేల ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని 27, 862 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఇవాల్టి నుండే అమలు చేస్తున్నామని.. జీవో కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని.. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎమ్మెల్యేలు కోదండరాం, నర్సిరెడ్డి, రఘోత్తం రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన, శృతి ఓజా, ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలం లో పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరుపల్లి నుండి చిన్న కొర్పోల్ కు పోయే రోడ్డు మార్గంలో కిలోమీటర్ దూరంలో మూడు ప్రాంతాలలో రోడ్డు మొన్నటి భారీ వర్షాల కారణంగా కొట్టుకపోయిన పరిస్థితి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు చిన్న కొర్పోల్ మరియు ఏడు తండాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి తెగిపోయిన రోడ్డును పూడ్చాలని సూరుపల్లి చిన్న కొర్పోల్ గ్రామ ప్రజలు వాహనదారులు రైతులు కోరుతున్నారు నిత్యం స్కూల్ బస్సులు తిరిగే ప్రధాన రహదారి ఇదే వచ్చేది పండుగ సీజన్ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు తక్షణమే స్పందించి రోడ్డు గుంతలు తెగిపోయిన రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు

## ఎమ్మెల్సీ. కోదండరామును. కలిసిన ఉద్యమకారులు

హైదరాబాద్ సెప్టెంబర్ 5. చిక్కడపల్లి ప్రజా గొంతుక డెస్క్.



తెలంగాణ ఉద్యమ సారధి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామును బుధవారం హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి భాస్కర్ జానకి రెడ్డి కలసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు అలాగే ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించాలని కోరారు ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఉద్యమకారులకు రావలసిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానని అన్నారని వారన్నారు

## గ్రామ ప్రత్యేక అధికారి లేక ఎక్కడి పనులు అక్కడే

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని రాజు పల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు వివరాల్లోకి వెళ్తే మండలంలోని రాజు పల్లి గ్రామంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల స్థానంలో గ్రామ ప్రత్యేక అధికారరులను నియమించడం జరిగింది కానీ మా గ్రామంలో ప్రత్యేక అధికారి లేక పారిశుద్ధ్యం లోపించి ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారు ఎక్కడ చూసినా గుంతలు కాలువలలో నీరు నిలువ ఉండి మురుగునీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు ఇప్పటివరకు మా గ్రామానికి ప్రత్యేక అధికారి ఎవరో అని కూడా తెలియదు గ్రామంలో నీటి సరఫరా సరిగా లేదని వీధిదీపాలు కూడా సరిగా వెలగడం లేదని పారిశుద్ధ నీరు, పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఈగలతో దోమలతో అంటువ్యాధులు ప్రబలి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగి వాహనదారులకు ఇబ్బందులు గురవుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని మా గ్రామ ప్రజలు బాధలు ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులకు గురవుతున్నామని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకొని గ్రామ అధికారిని నియమించి మా సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఈ సందర్భంగా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ గ్రామ ప్రజలు మల్సాని మాధవరావు నరసింహారావు లక్ష్మణ రావు గజ్జల బుచ్చయ్య కోసూరు మహేందర్ గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## బాధిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖులు.

శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 5:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన మొనగారి మల్లేశం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ స్నేహితులు ఐడిపిఎల్ శ్రీనివాస్ గౌడ్,మరియు చౌటాపూర్ శ్రీనివాస్ గౌడ్, 10,000వేల రూపాయలు తమ వంతు సహకారంగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే మెదక్ జిల్లా నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ తమ వంతు సహాయంగా దిశ కర్మ కార్యక్రమానికి 50 కిలోల సన్నబియ్యాన్ని ఇవ్వడం జరిగింది. అలాగే మీ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న మా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని చెప్పడం జరిగింది.

## మృతుడి కుటుంబనికి నిత్యావసర సరుకులు అందజేత.

శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 5:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,చండి గ్రామంలో ఇటివల మరణించిన శివన్న గారి భూపాల్ కుటుంబానికి అడిగిన వెంటనే కాదనకుండా ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రవీణ్ గౌడ్, నవీన్ కుమార్ , మల్లారెడ్డి , ఆంజనేయులు గౌడ్, ఎల్లేష్ , మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక న్యూస్ కథనానికి స్పందించిన ఎంపీ రఘునందన్ రావు.

యువతకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్ఫూర్తి. నిరుపేద అయిన సాదుల్లా నరసింహులుకు చేయూత. శివంపేట మండల బిజెపి నాయకులు వంజరి శ్యామ్ చొరవతో,

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 5 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన సాదుల్లా నరసింహులు చిన్నతనములోనే తల్లిదండ్రులను కోల్పోయి ఉండడానికి ఇల్లు లేక, భూమి లేక, అనాధగా మారిన వైనం, పెద్ద గొట్టుముక్కల గ్రామపంచాయతీ లోని ఒక మూలన తన నివాసముగా ఏర్పాటు చేసుకొని జీవితం గడుపుతున్నాడు. ఇటీవల ప్రజా ప్రజా గొంతుక పత్రికలో వార్త చూసిన మెదక్ జిల్లా ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మనసు చెల్లించి, మానవత్వం చాటుకొని సాదుల్లా నరసింహులు కు నిత్యవసర సరుకులు, మరియు ఆర్థిక సహాయం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ యువ నాయకుడు వంజరి శ్యామ్ గురువారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్ బిజెపి నాయకులు ఎరుకలి బిక్షపతి, గ్రామస్తులు రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత బాధితుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట యం పి ఆర్ గార్డెన్ లో దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దళితబందు రెండవ విడత రాని బాధితుల సమావేశం నిర్వహించిడం జరిగింది. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత నిధులపై ఏలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేస్తుంది 10 నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు చేస్తున్న అక్రమ అరెస్టులు చేసి నిర్భందిస్తుంది ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసి అనేక ఇబ్బందులకు గురించేస్తుంది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉధ్యేశం హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారుగా 5000 కుటుంబాలకు రెండవ నిధులు రావాల్సి ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల చిత్తశుద్ధి లేకుండ వ్యవహరిస్తుంది. గతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబందు పైలెట్ ప్రాజెక్టు ని పూర్తి స్థాయిలో మంజూరు చేయడంలో విఫలం అయింది.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దళితులకు రావాల్సిన రెండవ విడత నిదులను పూర్తి స్థాయిలో మంజూరు చేయాలనీ కోరుకుంటున్నాం. లేని పక్షంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి మొదలుకొని రాష్ట్ర వాప్తంగా ఆందోళగా కార్యక్రమలు చేయడానికి దళితులు సిద్ధంగా ఉన్నారని తెలపడం జరిగింది.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

-ఉపాధ్యాయులకు శాలువా కప్పి సత్కారం
-ఉపాధ్యాయులే ఉత్తమ సమాజ నిర్మాతలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




గురుపూజోత్సవ దినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువా కప్పి సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తరువాత గురువుల పాత్రనే కీలకం అన్నారు విద్యాబుద్దులు క్రమ శిక్షణ నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గొప్ప బాధ్యత గురువులదని అటువంటి గురువులను సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు గురువులను గౌరవించుకున్నప్పుడే సమాజంలో ప్రతీ మనిషికి విలువ ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, బత్తిని రవీందర్ గౌడ్ (బి ఆర్ గౌడ్) పంజాల సతీష్ కుమార్, బండ నవీన్, గంట కిరణ్ రెడ్డి, లంకదాసరి గంగరాజు,జంగ అనిల్, చల్లూరి విష్ణు వర్ధన్,ముక్క రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించిన...







అధ్యక్షుడు కావటి రాజు యాదవ్

ఓదెల మండల పరిధిలోని యాదవ సంఘం మండల అధ్యక్షుడు కావటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో యుపిఎస్ ఇందుర్తి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాద్యులందరికి శాలువాలతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ,, సర్వేపల్లి రాధాకృష్ణ తమిళనాడులోని తిరుతానిలో మధ్య తరగతి కుటుంబంలో 05 సెప్టెంబర్ 1988 లో జన్మించినారు. అయన మద్రాసులోని క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రం అభ్యసించినాడు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 1952 లో భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా నియమితులై 1962 వరకు కొనసాగారు,అదేవిధంగా 1962లో భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించినారు దేశంలోని తనకు 1969 లో భారత ప్రభుత్వం భారతరత్న తో సత్కరించినది అతను మంచి పొలిటీషియన్ మంచి ఫిలాసఫర్ మరియు మంచి ప్రొఫెసర్,హిందూ బనారస్ కళాశాలకు వైస్ ఛాన్సెలర్ విధులు నిర్వహించినరు నోబెల్ శాంతి బహుమతికి 11 సార్లు మరియు నోబెల్ బహుమతి కి 27 సార్లు సాహిత్యం లో నోబెల్ బహుమతికి 16 సార్లు నామినేట్ ఐనరు తను పాఠశాల నుండి వెళుతున్నప్పుడు విద్యార్థులు వెళ్ళవద్దని ఏడ్చినారు తప్పదని తెలుపగా తనమీద వున్నా ప్రేమ తో రైల్వేస్టేషన్ వరకు ఎద్దులు లేకుండా ఎడ్లబండి పైన తీసుకెళ్లినారు1962 లో విదర్థులు మరియు మిత్రులు పుట్టిన రోజు వేడుకలకు అనుమటించాలని అభ్యర్థించినారు అందుకు అయన నవ్వుతూ నా పుట్టినరోజు కు బదులు ఉపాధ్యాయ దినోత్సవం జరిపితే బాగుంటుందని సూచించినరు అప్పటినుండి సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగ జరుపుకోవడం జరుగుతుంది.తను 17-04-1975 లో మరణించడం బాధాకరం.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం రాజు యాదవ్ కు కృత్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో యాదవ సంగము మండల అధ్యక్షులు కావటి రాజుయాదవ్ బయమ్మపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్,కారోబార్ బకరాపు కుమారస్వామి యాదవ్. డోబిల మల్లయ్య మరియు హెచ్ఎం. జెట్టి రాధా, ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్,పి.శ్రీనివాస్, ఎం.కుమారస్వామి, జి.సుభాషచంద్రబోస్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు గురువారంవారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అదే విధంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానం..

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి గొప్ప అధ్యాపకులుగా తత్వవేత్తగా రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలు అందించిన ప్రజ్ఞశాలి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకుంటున్న అధ్యాపకులందరికీ హర్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు శ్రీరాములపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయుడు మంచి విద్యావంతులం తయారు చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ మహిళా ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేక విడుదల

మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు
ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం / మంచిర్యాల్ టౌన్:



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని (ఎల్ఐసి కాలనీలో) పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తన నివాసంలో మాట్లాడుతూ.. మంచిర్యాల - అంతర్గాం గోదావరి నదిపై రూ.164.00 కోట్లతో మంజూరు-అగ్రిమెంట్ అయిన బ్రిడ్జి పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని, దీని వలన హైదరాబాద్, కరీం నగర్, పెద్దపల్లి ప్రయాణం చేసే వారికి 18 కి.మీ. దూరం తగ్గుతుంది. కానీ స్థానిక ఎమ్మెల్యే కోకిరాల ప్రేమ సాగర్ రావు ఈ బ్రిడ్జిని ముల్కల్ల నుండి ముర్మూర్ మీదుగా నిర్మించాలని ప్రతిపాదన చేస్తున్నారు - ముల్కల్ల నుండి ముర్మూర్ మీదుగా అంతర్గాం వరకు గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడితే రూ.450.00 కోట్ల రూపాయల ఖర్చు మరియు 8 కి.మీ. మేరకు భూ సేకరణ చేయాల్సి ఉంటుంది - ఇవన్నీ చేసినా హైదరాబాద్ వెళ్లడానికి కేవలం 5 కి.మీ దూరం మాత్రమే తగ్గుతుంది - కావున ఈ ప్రతిపాదన వెంటనే విరమించుకొని గతంలో మాదిరిగానే మంచిర్యాల - అంతర్గాం పైననే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పై విషయము ననుసరించి మీకు తెలియజేయునది ఏమనగా, మంచిర్యాల పట్టణం గోదావరి నదిని ఆనుకొని ఉన్నది. అవతలి వైపు పెద్దపెల్లి జిల్లాలో అంతర్గాం అనే గ్రామం ఆనుకొని గోదావరి నది వరకు పురాతనమైన %=ఒదీ% డబుల్ రోడ్డు కలదు. మంచిర్యాల జిల్లా ప్రజలు, బెల్లంపెల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలు మరియు చంద్రపూర్ (మహారాష్ట్ర) వారు హైదరాబాద్ కు గోదావరిఖని నుండి రాజీవ్ రహదారిపై హైదరాబాద్ వెళ్ళే వారు. మంచిర్యాల-అంతర్గాం గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం వలన కేవలం రూ.164.00 కోట్ల వ్యయం అవుతూ 18 కి.మీ దూరం తగ్గుతుంది. దీనివలన సమయభారం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రజలకు ప్రయాణ ఖర్చులు కూడా తగ్గి సుఖవంతమైన ప్రయాణానికి ఆస్కారం ఉంది. దీనిని మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపెల్లి జిల్లా ప్రజలు నూటికి నూరు శాతం కోరుకుంటున్నారు. మీరు కావాలంటే ఈ బ్రిడ్జి నిర్మాణము యొక్క ఆవశ్యకతను ప్రజలతో అభిప్రాయ సేకరణ కూడా చేయించవచ్చు. కానీ మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని ముల్కల్ల నుండి ముర్మూర్ మీదుగా కట్టడం జరుగుతుంది అని ప్రెస్ మీట్ లలో అన్న స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వ్యాఖ్యలు అన్ని పత్రికలలో ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రతిపాదన వల్ల ఈ బ్రిడ్జికి అయ్యే వ్యయం రూ.450.00 కోట్లు మరియు 8 కి.మీ పైననే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. ఇంత ఖర్చు చేసి బ్రిడ్జి నిర్మించినను హైదరాబాద్ వెళ్ళడానికి కేవలం 5 కి.మీ దూరం మాత్రమే తగ్గుతుంది. 5 కి.మీ దూరం తగ్గడానికి రూ.450.00 కోట్ల ప్రజా ధనం ఖర్చు పెట్టడము అవసరమా ? అని మీరు గమనించగలరు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి అయి దూరాభారం తగ్గాలని మూడు జిల్లాల ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని అనుమతులు వచ్చి, టెండర్ ప్రక్రియ పూర్తి అయి, కాంట్రాక్టరు పనులు పూర్తి చేయడానికి అనుకూలంగా ఉన్న సందర్భంలో ఈ మంచిర్యాల - అంతర్గాం బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేక విడుదల చేస్తూ వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, మంచిర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, కౌన్సిలర్లు సుంకరి శ్వేతా-రమేష్, హఫీజ్ ఆ బేగం-తాజుద్దీన్, పంబల గంగా-ఎర్రన్న, హాజీపూర్ మండలం అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, హాజీపూర్ మాజీ ఎంపీపీ స్వర్ణలత-శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులకు హాజరు కావాలని ఆహ్వానాలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సాయి బాలాజీ ఎనక్లేవ్ అసోసియేషన్ - మల్లంపేట్, గణేష్ ఉత్సవ కమిటీ - జర్నలిస్ట్ కాలనీ, సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి - బాచుపల్లి వాసులు గణేష్ నవరాత్రులలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి ముఖ్య అతిథులుగా హాజరయి పూజలలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్ సిహెచ్ . జీతయ్య ముదిరాజ్, రాంచందర్ నాయక్ తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు నిర్వహించిన...



జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం సార్ జన్మదిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, కోదండరాం సార్ గారు ఆయుఆరోగ్యలతో సుఖ సంతోషాలతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుకున్నారుఆదివారం జరిగే ఉద్యమకారుల చైతన్యాత్రకి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ హాజరవుతున్నారనికావున జిల్లాలోని ఉద్యమకారులందరూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద కాలువల నుండి అమరవీరుల స్తూపం వరకు బైక్ ర్యాలీలో పాల్గొని మరియు సాయంత్రం ఐదు గంటలకు మంథని నియోజక వర్గం 6 గంటలకు రామగుండం నియోజకవర్గ కార్యక్రమంఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , పార్లమెంటు కన్వీనర్ బత్తుల శంకర్ , జిల్లా అధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ , జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్ , జి రాజిరెడ్డి జిల్లా కార్యదర్శి దామా సదానందం , జిల్లా కార్యదర్శి సంటి నర్సక్క , బుర్ర ధనుంజయ్ , జెఎసి సభ్యులు మారం మల్లేశం , సందేన నర్సయ్య , అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం...

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు వెచ్చిచ్చిందని అన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సింగరేణి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని అన్నారు. మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు మరియు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు, మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వయస్సు వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి ఒక్క వ్యక్తి చదువుకోవాలి, చదువులో రాణించాలని, అత్యున్నత స్థాయిలో దేశాన్ని నడిపించాలని డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయమని ఆయన అన్నారు.ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తిపట్ల శ్రద్ధ విద్యార్థులకు సులువుగా వేసే విధంగా విద్యాబోధన చేయాలని,విద్యార్థులకు చిన్న వయసు నుంచి మంచి అలవాట్లు నేర్పించాలని, నూతన విధానంలో విద్యాబోధన చేయాలని, చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు పాల్గొనే దిశగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి . సి.ఇ.బి కార్యదర్శి వి. హనుమంతు ఎ.సి.జి.ఇ ఎం. రామ్ రెడ్డి సమగ్ర శిక్ష సమన్వయకర్త పి. ఎం. షేక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవం సందర్భంగా పిల్లలకు పెన్సిల్లు పలకలు కాపీలు పంపిణీ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు ఆర్చాల బావి అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు పలకలు కాపీలు పెన్సిల్లు ఇవ్వడం జరిగింది అనంతరం అంగన్వాడి టీచర్ ఎండి కుషిత బేగం మరియు అంగన్వాడి ఆయా సైదమ్మ కి శాలువాలతో సన్మానించి మెమొంటోలు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షులు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ ముఖ్య సలహాదారుడు రుద్రాక్షి నరసింహ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ కార్యదర్శి మాద సైదులు ,ఆశా వర్కర్ సరిత, తదితరులు పాల్గొని గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# స్వయంగా మట్టి గణపతులు అందిస్తున్న రామకోటి రామరాజు

గజ్వేల్ ప్రజా గొంతుక



గణనాథుని విగ్రహాన్ని మట్టితో తయారుచేసి పూజిస్తే శుభప్రధమని పర్యావరనానికి ఎలాంటి హాని కలగదని కర పత్రాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించి గురువారం మట్టి విగ్రహాలను అందిస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు.గత 20సంవత్సరాలు భక్తితో మట్టి గణపతులు చేసి వేలాది భక్తులకు ఉచితంగా అందిస్తున్నారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. గత 20సంవత్సరాల క్రితం 20 విగ్రహాలతో ప్రారంభించి నేడు అంచేలంచెలుగా వేలాది మట్టి గణపతులను అందించడం వారి భక్తికి నిదర్శనం. భగవంతుని సేవ చేసుకోవడం అందరికి సాధ్యం కాదని అది కొందరికే సాధ్యం అని ప్రతి రోజు దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాడు ధార్మిక యువ కెరటం రామకోటి రామరాజు.ప్లాస్టరప్ ప్యారీస్ గురించి కరపత్రాల ద్వారా తెలియజేస్తూ...ప్లాస్టరప్ ప్యారీస్ తో జీవికోటి ప్రమాదం అని వేలాది కర పత్రాలను ముద్రించి ప్రచారాన్ని నిర్వహించి వారికీ తెలిసేలా రామకోటి సంస్థ తెలియజేయడం ఆదర్శనీయం.రామకోటి సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు నాటి నుండి ప్రతి భక్తునిచే రామనామాన్ని లిఖింపజేయడం రామకోటి రామరాజు రామభక్తి వారికే సాధ్యం. భవంతుని సేవ చేయడం అందరికీ సాధ్యం కాదు కొందరికే సాధ్యం అని నేడు రామకోటి రామరాజు తన సేవ ద్వారా నిరూపించుకుంటూ అందరి మన్ననలు పొందుతూ నిత్యం సమాజసేవలో ముందుంటున్నారు.

# అసలైన చరిత్ర నిర్మాత






ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ఫోటో కి పూలమాలలు వేసి స్మరించుకున్నారు, విద్యార్థులు ఉపాధ్యాయిని యొక్క ప్రాముఖ్యత ని సమాజంలో ఉపాధ్యాయిని యొక్క గొప్పదనాన్ని వ్యాస రూపంలో వివరించారు తదనంతరం పదవ తరగతి పిల్లలే ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధన చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపల్లి తిరుపతి రావు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు నడక నేర్పితే ఉపాధ్యాయుడు నడకతో పాటు నడవడిక నేర్పుతాడని, అన్నారు సమాజంలో ఉపాధ్యాయుడే అసలైన చరిత్ర నిర్మాత అని కొనియాడారు తోటి ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కరస్పాండెంట్ జూపల్లి తిరుపతి రావు కి మరియు ఉపాధ్యాయులందరికి అందరికీ సన్మానం చేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే కుంభం కి వినతి అందజేసిన

ఎస్ఎఫ్ఐ వలిగొండ జూనియర్ కళాశాల వద్ద పెండింగ్లో ఉన్న రిక్వెస్ట్ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలిబీబీనగర్ ల్లో వలిగొండ పేరుతో కొనసాగుతున్న ఎస్సీ బాలికల గురుకులం వలిగొండకు మార్చి సొంత భావన నిర్మాణం చేయాలివేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద పెండింగ్లో ఉన్న రిక్వెస్ట్ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు కళాశాల వద్ద బస్టాండ్ నిర్మాణం కాక బస్సుల ఆక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వర్షాలు వచ్చినప్పుడు కళాశాల నుండి వలిగొండ టౌన్ వరకు వర్షంలో తడుచుకుంటూ రావాల్సి వస్తుందని చెప్పి అన్నారు అదేవిధంగా వలిగొండ మండలం పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న ఎస్సీ బాలికల గురుకులం వలిగొండకు మార్చి సొంత భవన నిర్మాణం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసొల్ల నరేందర్ ఏసోబు వేముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## దివంగత గురువులను స్మరిస్తూ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...పొత్కపల్లిలో

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో పనిచేసిన దివంగత గురువులను స్మరిస్తూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో విశేషంగా సేవలందించిన దివంగత ఉపాధ్యాయులు నరసయ్య, రాంరెడ్డి ,నరసింహాచారి ,సరళ, గులాం సాబీర్ జ్ఞాపకార్థం గతంలో పూర్వ విద్యార్థులు ఒక భారీ కార్యక్రమాన్ని నిర్వహించి మిగులు నిధులను పాఠశాలకు ఫిక్స్ డ్ డిపాజిట్ రూపంలో అందజేశారు. ఆ డిపాజిట్ పై వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం రోజునపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సన్మానానికి వినియోగాంచాలని సూచించ డంతో నేడు విద్యార్థుల సమక్షంలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురువులు అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని పూర్వ విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య , ఉపాధ్యాయులు శ్రీనివాస్, భద్రయ్య,రమేష్ , జైపాల్ రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, రవి, రవిందర్, పద్మావతి, ఇట్టెం శ్రీనివాస్, హరికృష్ణ, సుజన, సంజీవ్, సి ఆర్ పి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు మనకు చదువుతో పాటు మంచి క్రమశిక్షణ,సమాజం పట్ల నైతికవిలువలతో మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతారని అన్నారు.ముఖ్యంగా మన ఎదుగుదలలో ప్రతిక్షణం అండగా నిలపడుతూ,ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా మన ఉన్నతినిచూసి మురిసిపోయే వాడు ఉపాధ్యాయుడని అన్నారు.ఆయన ఆశయ సాధనకై నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ,కొండ యాదయ్య మాజీ చైర్మన్,శ్రీనివాస్,భ్రమరాంబ, బాలయ్య,అనంతమ్మ,మరియు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేపల్లి జయంతి

ప్రజా గొంతుక/ కేసముద్రం /ఆగస్టు /5




మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో గురువారం భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ, తత్వవేత్త, ఆచార్యుడు, మహాజ్ఞాని, వేదాంతి, నిరాడంబరుడు, నిగర్వి, ఉపాధ్యాయ లోకానికే వన్నెతెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. అందుకే సర్వేపల్లి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామన్నారు .విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర గురువులు పోషిస్తారన్నారు. ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే..... ఆధారమైన దారం గురువు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సిడిపిఓ

వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ గురువారం సందర్శించారు పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలోని 7 అంగన్ వాడి కేంద్రాలలోని పిల్లలను వయసుకు తగ్గ బరువు లేని పిల్లలు ను ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రభుత్వ డాక్టర్ పిల్లలకు పరీక్షలు నిర్వహించి డాక్టర్ మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న వయసుకు తగ్గ బరువు లేని ఎత్తుకు తగ్గ బరువలేని పిల్లలకు ఐరన్ సిరప్ ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని తెలిపారు అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న పిల్లల గురించి తల్లులకు వివరించి అదేవిధంగా గర్భవతులకు పిల్లల తల్లులకు పోషకాహారం గురించి వివరించి మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని మరియు బాలామృతంతో పాటు పల్లి పట్టిలు నువ్వుల పట్టిలు ఇవ్వాలని సూచించారు ప్రతి నెల తమ పిల్లలు బరువును తెలుసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోదా ధనమ్మ అంగన్వాడి టీచర్లు బి వసంత జి బాల విజయ జి పద్మావతి ఉపేంద్ర బి సోమేశ్వరి సిహెచ్ సబిత హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ గర్భవతులు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ.మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామం మధిర ఎర్రకాలువ గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామ ప్రజలు స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర లింగస్వామి మాట్లాడుతూ ఎర్రకాలువ గ్రామం నుండి దుప్పల్లి గ్రామం వరకు వెళ్ళుటకు రోడ్డు సరిగా లేక మూడు కిలోమీటర్ల దూరం వెళ్లలేక గ్రామ ప్రజలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కెర ముత్తయ్య, ఎలుగు యాదయ్య, ఏలుగు మదార్, కీసరి యాదయ్య, కీసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ నిమర్యాదపూర్వకంగా కలిసిన మిర్యాలగూడ చేనేత సంఘం డైరెక్టర్ ుగడ్డం రమణయ్య

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రతినిధి// షేక్ షాకీర్// హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్ యం రామదుర్గారెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి శాలువాతోసన్మానించడం జరిగినది ఈ కార్యక్రమములో మిర్యాలగూడ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగరి రమణయ్య పాల్గొన్నారు

# అనుముల ప్రాజెక్టు పరిధిలో పోషణ మాసం కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్ //హాలియా





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసంలో భాగంగా అనుముల ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ఉదయశ్రీ ఆదేశానుసారం పోషణ మాసం షెడ్యూల్ ప్రకారం ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని టీచర్స్ కు సూపర్వైజర్స్ కు చెప్పడం జరిగింది. షెడ్యూల్ ప్రకారంగా మూడో తేదీ రోజున కథల ప్రాముఖ్యతపై ప్రీస్కూల్ తల్లులతో పిల్లలతో కథల పుస్తకాలు చదివించడం జరిగింది కథల వలన, కలిగే లాభాలు కథల వలన భాషాభివృద్ధి ఏకాగ్రత ఆసక్తి కలుగుతుంది అని తల్లులకు తెలియజేయడం జరిగిందిషెడ్యూల్ ప్రకారం నాలుగో తేదీన శ్యామ్ మరియు మ్యామ్ పిల్లలను బరువు ఎత్తు ప్రకారం పిహెచ్సి డాక్టర్ చే హెల్త్ చెకప్ చేయించి పిల్లలకు తీసుకోవాల్సిన సమతుల ఆహారము అంగన్వాడి కేంద్రం నుంచి ఇచ్చే బాల అమృతం ప్లస్సు మరియు ఎగ్స్ ఇవ్వడం జరిగింది ఐదవ తేదీ రోజున సిడిపిఓ ఉదయశ్రీ గృహ సందర్శన చేసి గర్భిణీ మరియు బాలింతలు మరియు శ్యామ్ మరియు మ్యామ్ పిల్లల గృహాలను సందర్శించి ఆ పిల్లల బరువు ఎత్తు పోషణ స్థాయి గురించి మరియు గర్భవతి తీసుకోవలసిన పోషకాహారం గురించి బాలింత పాలిచ్చే పద్ధతుల గురించి , పోషకాహారము పరిశుభ్రత మరియు పిల్లల బరువులు క్రమంగా ఎలా పెరగుతారు అనే దాని గురించి వివరించడం జరిగినది అలాగే గర్భిణీలకు హెల్త్ చెకప్స్,ప్రతి రోజూ ఐఎఫ్ఏ క్యాల్షియం,ట్యాబ్లెట్లు తీసుకోవాలని చెప్పడం జరిగింది , సిడిపిఓ మేడం ,సూపర్వైజర్ రమాదేవి, అలీ నగర్ అంగన్వాడీ టీచర్ ఫర్జానా గృహ సందర్శనం చేయడం జరిగింది.. పోషణ మాసం ప్రతిజ్ఞను చేయించడం జరిగింది

## మొగరాలగుప్ప గ్రామంలో ఘనంగా కొత్తల పండగ

ప్రజా గొంతుక సెప్టెంబర్ 5 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లో మూకమామిడి గ్రామ పంచాయతీ మొగరాలగుప్ప గ్రామంలో ఆదివాసీలు తమ సంప్రదాయంగా వస్తున్న కొత్తల పండుగను గురువారం నాడు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ముందుగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు పూజలు చెసి వన దేవతలకు,ఇలవెల్పులకు గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసారి గోపయ్య,కొండ్రు పోతురాజు, కీసారి రాములు, ఉకే వెంకటేష్,పోడియం సీతారాములు,కుంజా వెంకటేష్,కొండ్రు రాజమ్మ, కిసారీ చిట్టెమ్మ,కాక భద్రమ్మ గడ్డం వెంకటమ్మ,కొండ్రు జయ,కిసారీ వెంకట్టమ్మ,కాక కిరణ్,గడ్డం శోభన్, కిసరీ లక్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024–25 సంవత్సరానికి తెలుగు, బాటని, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో సంబంధిత సబ్జెక్టులో ఓసి, బిసి అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పీహెచ్ డి, నెట్, సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా విద్యాఅర్హతలతో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 4.00వరకు కళాశాల కర్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా భారతరత్న మథర్ తెరిస్సా 27 వ వర్ధంతి

కోదాడ నియోజకవర్గం యునేటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డా.వి. యెషయా ఆధ్వర్యంలో
ఉమ్మడి నల్గొండ జిల్లా (ఏ.ఐ. ఎఫ్.యం. టి.యస్. ఓ )అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : కోదాడ పట్టణ మున్సిపాలిటీ ప్రాంగణంలో వున్నా మథర్ థెరిస్సా విగ్రహం వద్ద కోదాడ నియోజకవర్గ యునేటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ వద్ద వున్నా మథర్ తెరిస్సా విగ్రహం వద్ద 27 వ వర్ధంతి కీ ముఖ్య అతిథి గా కోదాడ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్. క్రిస్టియన్ కో ఆప్షన్ మెంబర్ శ్రీమతి వంటెపాక జానకి యేసయ్య "ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజెషన్" నల్గొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మథర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం అనీ సమాజంలో ఆమె చేసిన సేవా ప్రపంచంనీకే ఆదర్శం అనీ అన్నారు.భారతరత్న మదర్ థెరీసా సెప్టెంబర్ 5, 1997 లో కలకత్తా లో మరణించిందని. ఈమె అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసి. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కోల్కతా (కలకత్తా) లో, 1950 లో స్థాపించింది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు,(కుష్ఠు) రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది.ద్వారా 1970 ల నాటికి మానవతా వాదిగా, పేద ప్రజలు, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందింది. ఈమె తన మానవ సేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలచే ప్రశంసలు పొందిందని,ఆమె మరణానంతరం పోప్ జాన్ పాల్ %××% చే దైవఆశీర్వాదం ,సేయింట్ మరియు బ్లెస్డ్ థెరెసా ఆఫ్ కలకత్తా బిరుదు పొందిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ దేవిడ్ రాజు, కో ఆర్డినేటర్ మాద్గుల సుందర్ రావు, నియోజకవర్గం సెక్రెటరీ పాస్టర్ రాజేష్, కోర్కమిటీ చైర్మన్ రెవ. డా. సి. హెచ్ లూకా, టౌన్ ప్రసిడెంట్ ప్రభుదాస్, నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ దేవిడ్ రాజారావు, పాండు , రెవ. మీసా దేవసహాయం, రెవ. తలకప్పల దయాకర్ , రెవ. రవికాంత్, రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, యువ నాయకులు మాద్గుల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రేడాస్ ఫార్మసీని ప్రజలు

## సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేటలో కుడ కుడా రోడ్డులో క్రేడాస్ ఫార్మసీ బ్రాంచ్ ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన మందులను అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్రేడాస్ ఫార్మసీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలాజీ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాస్ ఫార్మసీ మొదటి బ్రాంచ్ ను పాస్టర్ రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభింపజేసి మాట్లాడారు. నిర్వాహకులు బొజ్జ ప్రసాద్ మాట్లాడుతూ క్రీడేస్ ఫార్మసీ అన్ని రకాల మందులను ప్రజలకు రాయితీ ధరలతో అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రెగ్యులర్ మెడిసిన్ లో 20% రాయితీ జనరిక్ లో 50% రాయితీని అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రీడాస్ ఫార్మసీ బ్రాంచ్లను సూర్యాపేటలో మరో మూడు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రామకృష్ణ, సిబ్బంది ఫార్మా సిస్ట్ అనూష, తదితరులు ఉన్నారు.

# ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లోఘనంగా

# ఉపాధ్యాయ దినోత్సవావం వేడుకలు

ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్ ఏరువ బాలశౌరెడ్డి
ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ బి ఆనంద్
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, జన్మదినాన్ని పురస్కరించుకొని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లోఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్ ఏరువ బాలశౌరెడ్డి, వచ్చారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి గొప్పగా ఉపన్యసించారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ బి ఆనంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల చౌరెడ్డి,నూతనంగా నిర్మించిన స్టేజిని, పాఠశాల ముఖద్వారాన్ని, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన గదులను ఆశీర్వదించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల చౌరెడ్డి,మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారతదేశం అంతటా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. గౌరవనీయ విద్యావేత్త, భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, భారతదేశ రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి. ఆయన ఓ పండితుడు, ఉపాధ్యాయుడు అలాగే ఓ తత్వవేత్త కూడా. 1962 నుండి భారతదేశం అంతటా పాఠశాలలు, ఉన్నత విద్యాసంస్థలు విద్యార్థులకు నేర్చుకోవడంలో సహాయపడటానికి కృషి చేసిన దేశంలోని ఉపాధ్యాయులందరికీ నివాళులర్పించడం ద్వారా ఈ రోజును డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి కొన్ని ఆసక్తికరమైన వాస్తవాలు..డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న తమిళనాడులోని తిరుతానిలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన మద్రాసులోని క్రిస్టియన్ కాలేజీలో తత్వశాస్త్రం అభ్యసించాడు.డాక్టర్ రాధాకృష్ణన్ మైసూరు విశ్వవిద్యాలయం నుండి కలకత్తా విశ్వవిద్యాలయం వరకు వివిధ కళాశాలల్లో బోధించారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయం, అలాగే బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా సేవలందించారు.అతను ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బోధించిన మొదటి భారతీయుడు. 1930లో, చికాగో విశ్వవిద్యాలయంలో తులనాత్మక మతంలో హాస్కెల్ లెక్చరర్గా పని చేసారు.డాక్టర్ రాధాకృష్ణన్ ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) కు భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. అలాగే 1948లో యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డు ఛైర్మన్ గా ఎన్నికయ్యారు డాక్టర్ రాధాకృష్ణన్ 1952లో భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. 1962లో భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.ఆయనకు 1954లో దేశంలోని అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నోబెల్ బహుమతికి 27 సార్లు, సాహిత్యంలో నోబెల్ బహుమతికి పదహారు సార్లు, నోబెల్ శాంతి బహుమతికి పదకొండు సార్లు నామినేట్ అయ్యారు.ఆయన రచనలలో ఇండియన్ ఫిలాసఫీ, ది ఫిలాసఫీ ఆఫ్ ది ఉపనిషత్తులు, యాన్ ఐడియలిస్ట్ వ్యూ ఆఫ్ లైఫ్, ఈస్టర్న్ రిలీజియన్స్ అండ్ వెస్ట్రన్ థాట్, ఈస్ట్ అండ్ వెస్ట్ సమ్ రిఫ్లెక్షన్స్ ఉన్నాయి.ఎంతో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 5

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని. ఎం పి యు పి ఎస్ రుసుంపల్లిలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ గురువు అంటే అజ్ఞానం అనే అంధకార చీకటిని పారద్రోలి విజ్ఞానం అనే వెలుగుని ప్రసాదించే మార్గదర్శి,, ఈ మాటకూ ఏ మాత్రం తీసిపోని వ్యక్తి మన తెలుగువారైన," డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని" తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు ఘన%శీ%గా సన్మానించారు .ఈ కార్యక్రమంలో. హెచ్ ఎం చంద్రకాంత్,అంజమ్మ,శ్రీహరి,అసద్,శ్యామల,అరుణ,మమత,సరస్వతి, గోపాల్ పాల్గొన్నారు.

# ది గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంక్

## వారు ప్రమాదబీమా చెక్ పంపిణి



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో, ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారు అయిన మంద ప్రణయ్ యొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు, మంద ప్రణయ్ ఒక ప్రమాదంలో మరణించారు. మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని తండ్రి అయిన మంద సంపత్ కు 1లక్ష రూపాయల చెక్కును మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయజ్ మరియు బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయజ్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్తో తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటీఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ? 4,300/- తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# బస్సు షెల్టర్ ను ప్రారంభించిన కొత్తగూడెం

# ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )సెప్టెంబర్ 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి మరియు కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు సౌకర్యం కోసం 2024 సెప్టెంబర్5 గురువారం రుద్రంపూర్, గౌతంపూర్ నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా 03 (మూడు) లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రుద్రంపూర్ మరియు గౌతంపూర్ నందు నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన సివిల్ ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించడం జరిగింది.ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం మరియు ఎండాకాలంలలో వారు బస్ వచ్చేవరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని యూనియన్స్ ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను రుద్రంపూర్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు రుద్రంపూర్ రామాలయం కాంప్లెక్స్ ఎదురుగా అమరవీరుల స్థూపం ప్రక్కన ఉన్న ఈ స్థలమునందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఎజిఎం (ఈ ఎండ్ ఎం) వి.దుర్గాప్రసాద్, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, అధికారులు ఎన్.యోహాన్, ఎస్ సదానందం, టి.సత్యనారాయణ, బి.మాధవ్, మదన్ మోహన్, ఎం. శ్రావణ్ కుమార్, ఎం. మురళి, జి. సంఘమిత్ర, హరీష్, వి.శ్రీనివాసరావు, కే.శేషశ్రీ మరియు ఇతర అధికారులు, సిబ్బంది, బస్సు నందు ప్రయాణం చేస్తున్న ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలి

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా డిమాండ్

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



గత అనేక సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేదలకు సేవ చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్షలు లేకుండా వారి సర్వీస్ ను గుర్తించి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుగురువారం నాడు సెకండ్ ఏఎన్ఎంల రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నరసింహ హాజరై వారి ఉద్దేశించి మాట్లాడారు. 10 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెండవ ఏఎన్ఎంలుగా పనిచేస్తూ నిరుపేదలకు సేవలు అందిస్తు రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారందరినీ ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారునిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వీరి జీతాలు మాత్రం పెరగాక పోవడం వల్ల కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి ఏర్పడిందని తక్షణమే ఏఎన్ఎంల జీతాలను పెంచాలని ఆయన అన్నారువీరి మీద పని భారం అధికం అయ్యి కొన్ని సందర్భాలలో కుటుంబాలకు కూడా దూరమయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ పేదలకు సేవలు చేస్తున్న వీరిని ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పైన రాబోయే కాలంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముట్టడి నిర్వహిఇస్తామని ఆయన తెలిపారుఈ రాష్ట్రంలో ఏఐటీయూసీ తప్ప ఇతర ఏ కార్మిక సంఘం కూడా నిరంతరం ఉద్యోగుల తరఫున కార్మిక వర్గం తరఫున పోరాడే సంఘం లేదని అది కేవలం ఒక ఏఐటీయూసీ సంఘం మాత్రమేనని ఆయన అన్నారుభవిష్యత్తులో జరిగే పోరాటాలకు సెకండ్ ఏఎన్ఎం సోదరీమణులు అంత సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారుసెకండ్ ఏఎన్ఎంల యూనియన్ నాయకురాలు జయ పద్మ సువర్ణ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చంద్ర యాదవ్ ఎస్ మల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు సమావేశంలో మాట్లాడారు ఈ సమావేశంలో జయమ్మ సుజాత కే పద్మ నిర్మల సునీత స్వర్ణలత తదితరులు పాల్గొన్నారుఅనంతరం నూతన కమిటీని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నదిజిల్లా అధ్యక్షురాలుగా జే పద్మ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సువర్ణ లు ఎన్నికయ్యారు వీరితోపాటు జిల్లా ఆఫీస్ బేరర్స్ 11 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులు 21 మందితో నూతన కమిటీ ఎన్నిక అయినట్టు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు

## నిరాధారమైన ఆరోపణలు మానుకో "సూసైడ్ స్టార్ " కౌశిక్ రెడ్డి

కవ్వంపల్లి గురుంచి మాట్లాడే అర్హత నీకు లేదు, లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు- యువజన కాంగ్రెస్ నాయకులు- టేకుల శ్రావణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుజూరాబాద్ ఎమ్మెల్యే "సూసైడ్ స్టార్ "పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలు అర్థరహితమని యువజన కాంగ్రెస్ నాయకులు త టేకుల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ని ఉద్దేశించి మాట్లాడుతూ...హుజురాబాద్ శాసన సభ్యులు అర్థరహిత ఆరోపణలు చేస్తూ నవ్వుల పాలు అవుతున్నారని,మచ్చలేని నాయకులు,ప్రజాసేవకులు ,విద్యావంతులు,డాక్టర్ గా ఎనలేని సేవలు అందించిన గొప్ప మనిషి ,దళిత సామాజిక వర్గానికి చెందిన అత్యున్నత విలువలు కలిగిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.నియోజకవర్గ ప్రజలు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు చేరి,పంట పొలాలు దెబ్బతిని రైతన్నలు కష్టాల్లో ఉంటే కనీసం నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడని మీరు ఈ రోజు నియోజకవర్గంలో ప్రత్యక్షమై హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకోసం ఏదో మాట్లాడుతారు అనుకుంటే గత ప్రభుత్వం చేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గురించి మాట్లాడి మీ నాయకుల తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం "డైవర్షన్ పాలిటిక్స్ " చేస్తున్నావని అన్నారు. మున్నేరు వరద బాధితుల పరామర్శకు వెళ్లిన సందర్భంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా కారు నడుపుతూ వారి పార్టీకి చెందిన కార్యకర్త కాలు పై కారు ఎక్కించగా అతడి కాలు విరగడంతో ఆ విషయాన్ని తప్పుదోవ పట్టించడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల విమర్శలు చేస్తూ ప్రజల మనసుమల్లె విధంగా పాత్రికేయ సమావేశం నిర్వహించావని రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని అన్నారు.నేటి పాత్రికేయుల సమావేశంలో అధికారుల పట్ల నీ మాటలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని గతంలో మీరు ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో మీరు అధికారుల పట్ల వ్యవహరించిన తీరు, రాష్ట్ర ప్రజలందరూ చూసారని అనేక సందర్భాల్లో మీ పార్టీ సమావేశాల్లో సీపీ ,కలెక్టర్ జిల్లాకు సంబంధించిన అధికారులు అందరూ మా వాళ్ళే అని, మీ పార్టీకి చెందిన కార్యకర్తలను బెదిరించి భయభ్రాంతులకు గురి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు.నియోజకవర్గ ప్రజలు కష్టాల్లో ఉంటే ఏమి మాట్లాడాలో కూడా తెలియని వ్యక్తిని ఎన్నుకున్నామని ప్రజలు భాద పడుతున్నారని అన్నారు.నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన నీకు కవ్వంపల్లి విమర్శించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని అన్నారు.ఇకపై కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వం అని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఫోన్ తో పాటు జిల్లా అధికారుల ఫోన్ కూడా ప్రభుత్వం ట్యాప్ చేస్తుంది..

కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న శ్రద్ధ రుణమాఫీలో ఎందుకు లేదు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు, ఎంపీల ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు జిల్లా పోలీస్ అధికారుల ఫోన్లు కూడా ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గురువారం జమ్మికుంటలోని మున్సిపల్ చైర్మన్ నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే మాకు సంబంధించిన పర్సనల్ ఇన్ఫర్మేషన్ కూడా ప్రభుత్వానికి ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. మేము ఎక్కడికి వెళ్లినా, ఏం మాట్లాడినా ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. నిన్న మానకొండూర్ శాసనసభ్యుడు హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో ఒక ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారని, ఆ ఇంటర్వ్యూలో కరీంనగర్ సిపి నుంచి మానకొండూరు సిఐ కి వీడియో కాన్ఫరెన్స్ రావడం లేదని ఎలా చెప్పారని ఆయన ప్రశ్నించారు. సిపి టెలి కాన్ఫరెన్స్ గోప్యంగా ఉంటుందని అయినప్పటికీ మానకొండూరు శాసన సభ్యుడికి ఆ విషయం తెలిసిందంటే కరీంనగర్ సిపి ఫోన్ కూడా ట్యాప్ చేశారని అర్థమవుతుందన్నారు. కరీంనగర్ లో ఉన్న అధికారుల అందరి ఫోన్లు చేస్తున్నట్టు ఇంటర్వ్యూలో శాసనసభ్యుడు చెప్పకనే చెప్పారన్నారు. కరీంనగర్ సిపి ఫోనే ట్యాప్ చేసినవారు మా ఫోన్ ట్యాప్ చేయడం లేదంటే ఎలా నమ్మమంటారని ఆయన ప్రశ్నించారు. మా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారనే అనుమానం ఉండేదని నిన్నటితో ఆ అనుమానం కూడా నిజమైందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ కూడా కరీంనగర్ జిల్లా సిపి ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ ఎంక్వయిరీ కి ఆదేశించాలని అన్నారు. బండి సంజయ్ కేంద్ర హోం మంత్రిగా దీనిపై పూర్తి విచారణ జరిపించడానికి తప్పక ముందుండాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, రైతులంతా రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల రుణమాఫీ మొత్తం కావాలంటే 49 వేల కోట్లు అవసరం ఉంటుందని బ్యాంకర్లు చెప్పినప్పటికీ వాటిని కటింగ్ చేసి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పూర్తి రుణమాఫీ చేయాలంటే 40,000 కోట్లు సరిపోతాయని చెప్పారన్నారు. తర్వాత మాట మార్చి 31,000 కోట్లు చెప్పి, బడ్జెట్లో 26 వేలు కోట్లు చూపించి చివరికి 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, అవి కూడా పూర్తిస్థాయిలో చేశారో లేదో కూడా అర్థం కావడం లేదన్నారు. బ్యాంకర్లతో మీటింగ్ పెట్టుకున్నప్పుడు 500 కోట్లు మాత్రమే రిలీజ్ చేసామని మంత్రి బట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. ప్రభుత్వానికి ఫోన్ ట్యాపింగ్ చేయడంలో ఉన్న శ్రద్ధ రుణమాఫీ చేయడంలో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వివిధ శాఖల అధికారుల పోస్టింగ్ల విషయంలో అధికారులు మా మాట వినడం లేదని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చెబుతున్నారని, పోస్టింగ్ల విషయంలో మేము ఎలాంటి జోక్యం చేసుకోమని, అధికారులకే పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులుగా ఓడిపోయిన వారికి చెక్కులు పంపిణీ అధికారం ఎవరిచ్చారని, అధికారులు కూడా ప్రోటోకాల్ పాటించకుంటే గతంలో కోర్టుకు వెళ్లి అధికారులపై చర్యలకు ఆదేశాలు ఇప్పించామని వాటిని గుర్తుంచుకొని అధికారులు కూడా మెదలాలి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్




ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో గురువారం రోజున ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవంను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోకి పూలమాల వేయడం జరిగింది. తదనంతరం విద్యార్థులు ప్రిన్సిపల్ శ్రీధర్ బాబును మరియు ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శంషుద్దీన్, రవి ,అమిన్ షరీఫ్, పరుపాటి తిరుపతిరెడ్డి, సూర్య భగవాన్, లక్ష్మీనారాయణ ,అన్వర్ పాషా, అజీముద్దీన్, భవాని, కొన్ని తిరుపతి, వెంకటేష్ ,రామాచారి, రమేష్ పి డి,సంధ్యారాణి, దేవేందర్, కొమురయ్యలను విద్యార్థులు ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి సమాజంలో నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయ పాత్ర గురించి వివరించడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పలువురు మంత్రులు కలిసిన గ్రామస్తులు

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం



మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ప్రజలు గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను కలిసారు. అనంతరం వారు తిమ్మాపూర్ గ్రామం నుండి లక్ష్మాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు కొత్తది మంజూరు చేయాలని గత పది సంవత్సరాగా రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిర్మితమైన ప్రభుత్వంలో కొత్త రోడ్డును మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. అలాగే సికింద్రాబాద్ నుండి తిమ్మాపూర్ కి వచ్చే కంటోన్మెంట్ డిపో, హాకీంపేట్ డిపోల బస్సు సర్వీసులను రోడ్డు కారణంగా నిలిపి వేసారని వాటిని మళ్లీ పునరుద్ధరించాలని కోరడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిపో మేనేజర్ తో మాట్లాడగా డిపో మేనేజర్ స్పందించి వెంటనే బస్సు సర్వీసులను కొనసాగిస్తామని చెప్పారు. తిమ్మాపూర్ గ్రామానికి త్వరలోనే బిటి రోడ్డు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి బస్సు సౌకర్యాలు పెంచాలని కోరడంతో మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్క ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల షిపెర్ మెన్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాశమైన కనకరాజు మండల నాయకులు వెంకటేష్,మహేష్, కనకరాజు,సాయికిరణ్,కృష్ణ, రవి, భాస్కర్, రవి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనది

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించినారు.మొదట అధ్యాపక బృందంతో సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకంలో పాఠాలే కాదు,తమ నిత్య జీవితంలో నేర్వాల్సిన గుణపాఠాలు కూడా నేర్చుకోవాలంటే గురువు వద్దకు తప్పకుండ చేరాలని అన్నారు.ఏ వృత్తికి లేని ఇతివృత్తం ఉపాధ్యాయ రంగానిదని కొనియాడారు.ఏ వ్యక్తికి లేని శిష్యకోటి పరివృత్తం కేవలం ఉపాధ్యాయునికి మాత్రమే సొంతమైనదని తెలిపారు.ఈ లోకంలో తండ్రీకొడుకుల సంబంధం, అట్లాగే భార్యా భర్తల,తల్లీ కొడుకుల సంబంధం వలె గురు శిష్య సంబంధం కూడా స్థిరమైనది,పవిత్రమైనదని పేర్కొన్నారు.గురువు శిష్యునికి విద్యాబుద్ధులను నేర్పించడమే కాకుండా అతడు తనను మించిపోయేంతగా అభివృద్ధి చెందాలని కోరుకుంటాడు. తన శిష్యుడు ఆకాశమే హద్దుగా ఎదగాలని,చివరకు తాను కూడా శిష్యుని చేతిలో పరాజయం పొందేంతగా శిష్యుని శ్రేయస్సును గురువు ఎల్లప్పుడూ కోరుకుంటాడు గురువు అన్నారు.అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండి పాఠశాలకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్,రాజు,చందర్,బాల్ రాజు,హరిప్రసాద్, పాండు, మోహన్, బాలమణి,హన్మ్య, ఘంటసాల పెంటయ్య, బాల్య, రాజా, రాము, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

### మంత్రికి లేఖ రాసిన జమ్మికుంట పట్టణ మహిళా

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హైడ్రా పై హుస్నాబాద్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బి.సి. సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లేఖ రాసిన హుజురాబాద్ నియోజకవర్గ జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తెలంగాణ రాష్ట్ర హుజూరాబాద్ నియోజకవర్గ. జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్. లేఖ రాసారు.హైడ్రా పై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని.చెరువులు,కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్ ను లేఖ ద్వారా. విజ్ఞప్తి చేస్తున్నాము......

# పంట పొలాల్లో హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్....

(ప్రజా గొంతుక న్యూస్) షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//



విజయవాడ నుండి హకింపేటకు వెళ్తున్న ఆర్మీ హెలికాప్టర్ సాంకేతిక కారణల వల్ల నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలోని వనిపాకల గ్రామంలో మే డే సైదులు వ్యవసాయ క్షేత్రంలోని పంట పొలాల్లో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. హెలికాప్టర్లో ముగ్గురు ఆర్మీ అధికారులు ఉన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలోని బాధితులకు వరద సహాయక చర్యలు చేపట్టిన హెలికాప్టర్ మార్గమధ్యంలో సాంకేతిక కారణాలతో వ్యవసాయ పొలాల్లో సురక్షితంగా దింపారు. హెలికాప్టర్లో పైలెట్ తో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు సమాచారం. ఊపిరి పీల్చుకున్న అధికారులు హైదరాబాదు నుండి టెక్నీషియన్ను వెంటనే పిలిపించి మరమ్మతులు చేయించారు. వరద బాధితులకు సహాయం కోసం జయపూర్ నుంచి విజయవాడకు 5 హెలికాప్టర్లు వెళ్లి అక్కడి ప్రజలకు ఆర్మీ అధికారులు సాయం చేసి తిరుగు ప్రయాణంలో ఐదు ఆర్మీ హెలికాప్టర్లో ఒక హెలికాప్టర్ సాంకేతిక కారణంతో పైలట్ అత్యవసరంగా సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఏదేమైనప్పటికీ హెలికాప్టర్ ను తిరిగి తీసుకువెళ్లారు దీంతో ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పదో వార్డులో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హిత మట్టి, పంచగవ్య గణపతి విగ్రహాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత, అందుకే మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అవగాహన కల్పించడానికి కాలనీ వాసులకు మట్టి గణపతి విగ్రహాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి గణపతి విగ్రహాలను వినాయక చవితి రోజు పూజించాలని అందరూ పర్యావరణాన్ని, జల చరాలను కాపాడటం తమ సామాజిక బాధ్యత గా భావించి మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం అన్నారు.అందరి కి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్, జీవన్, రాజేష్, రాఘవేంద్ర, రాజ్ కుమార్, మహదర్, సంతోష్, కిరణ్, సంజీవ, సతీష్, తదితరులు పాల్గొన్నారు

# పురుగుమందుల పిచికారిలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పల్నాటి రాంబాబు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/09

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని అరపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సిబ్బంది పల్నాటి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ రైతులు వివిధ పంటలపై పిచికారి చేసే సమయంలో తప్పనిసరిగా %ఛా.ా.జు% లను శరీరాన్ని కప్పి ఉంచే విధంగా హెల్మెట్ మరియు కంటి అద్దాలు,%ఛా% మాస్క్, బ్లౌజులు ధరించాలని వీలైతే బూట్లను కూడా ధరించే విధంగా ఉండాలని తెలిపారు పురుగుమందుల యొక్క అవశేషాలు శరీరం మీద పడి చర్మవాదులు వచ్చే అవకాశం ఉన్నందున అనారోగ్యం పారిన పడకుండా ముందు జాగ్రత్తగా %ఛా.ా.జు% లు వాడాలని తెలిపారు మరియు అనునిత్యం కురుస్తున్నటువంటి వర్షాలకు పత్తి పంట ఎర్రబడడం,ఎండు తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని వీటికి జాగ్రత్తలు పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని పత్తి పంటపై%చీా.ఖ%మరియు19.1919 లాంటివి పిచికారి చేయడం వలన తెగుళ్లను నివారించుకోవచ్చు అని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ రైతులు గుండాల బుచ్చిరెడ్డి ,మహేందర్ రెడ్డి, వడాల ఆగి రెడ్డి ,లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, ఎడ్డే నాగేశ్వరరావు , దామర కొండ నరసింహస్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎస్సై యుగంధర్ గౌడ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి రాధాకృష్ణన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

ఘనంగా న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు
పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెల్కిచర్ల గ్రామంలోని న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్,పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,పాఠశాల సెక్రెటరీ వెంకట్ రాములు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి సమాజ మార్గదర్శకులు,సమాజానికి మూల స్తంభం లాంటి వ్యక్తులు గురువులు. అలాంటి గురువులను సన్మానించడం గొప్ప విషయం అని కొనియాడారు.తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయుడు జీవితంలో ఎలా బతకాలని జ్ఞానం ఇస్తాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఆంజనేయులు,మొగులయ్య, మమత,ఝాన్సీ,చైతన్య, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షానికి నేలమట్టమైన పెంకుటిల్లు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పలు గ్రామాలలోభారీ వర్షాలతో పాత ఇండ్లు నెల మట్టమవుతున్నాయి.గత నాలుగు రోజుల నుండి ఏకధాటిక కురిసిన భారీ వర్షానికి మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన జరుపుల బాలు %ూ/శీ% బాలు పెంకుటిల్లు పూర్తిగా నేలమట్టం అయిందని బాధితులు తెలిపారు. కూలిపోయే సమయానికి ఆ ఇల్లులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు అధికారులు తమ ఇళ్లను పరిశీలించి తమకు బాధితులు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా చేశారు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవం గురించి పిల్లలకు పాఠశాల ప్రిన్సిపాల్ సరోజనమ్మ తెలియజేశారు సర్వ పెల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ నుండి రాష్ట్రపతి వరకు అంచలంచలుగా ఉన్నత శిఖరాలకు ఎదిగారని మీరు కూడా జీవితంలో రాధాకృష్ణ గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రిన్సిపాల్ సరోజనమ్మ విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు

జైనూరు సంఘటనపై పుకార్లు వదంతులు నమ్మవద్దు
రామగుండం పోలీస్ కమీషనర్ ఏం. శ్రీనివాస్ ఐపిఎస్.





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., జైనూర్ లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో కమీషనరేట్ పరిధిలో ఆదివాసీ గూడాలు ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా కవ్వాల్, లోతోర్రే, దేవుని గూడా, కిష్టా పూర్ గ్రామాలను సందర్శించి ప్రజలు యువత గ్రామ పెద్దలతో, ఆదివాసీ సంఘాల నాయకులతో మాట్లాడుతూ. ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కమిషన్ పరిధిలో ఏ పోలీస్ స్టేషన్లో అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలా కాకుండా ధర్నాలు రాస్తారోకోలు కి పాల్పడడం చట్టాన్ని చేతిలోకి తీసుకొని గొడవలకు అల్లర్లకు పాల్పడడం చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులు నమ్మవద్దని సూచించారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో జైనూర్ ఉందని తెలిపారు. సోషల్ మీడియా నందు వదంతులను వ్యాప్తి చేసే వారిపై గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరిస్తున్నారని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు.సిపి వెంట ఆర్ఐ లు సంపత్, వామన మూర్తి, జన్నారం ఎస్సై రాజవర్ధన్ పాల్గొన్నారు

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏఈఓ

గంగారం సెప్టెంబర్ 5( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ )



మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో గత మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారి ఏఈఓ ధరణిష్ క్షేత్ర సందర్శన చేసి పరిశీలించడం జరిగింది దీనిలో భాగంగా అన్ని గ్రామాలలో మొక్కజొన్న పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టం జరిగిందని చెప్పారు గ్రామాల వారిగా పంట నష్టం పోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని సర్వే పూర్తి చేసిన తర్వాత తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధరణిష్ నష్టపోయినా రైతులు మధారపు సంతోష్ నూకల రవీందర్ జీనుగొని రాజు వేరనేని కిషన్ కునూరి మహేందర్ జక్కుల సతీష్ గుండగాని శ్రీధర్ గిరగాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రీవాణి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/09

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ వారు ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో ఆరేపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు శ్రీవాణికి అవార్డు లభించింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. విద్యార్థులకు వివిధ రకాల కృత్యల ద్వారా బోధన చేయటమే కాకుండా రాష్ట్ర స్థాయి సెమినార్లకు ఎన్నిక కాబడి అదేవిధంగా సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర రాష్ట్రస్థాయికి కూడా ఎన్నికైంది. విద్యార్థులకు చేస్తున్న సేవలకు గాను జిల్లా విద్యాశాఖ వారు ఈ అవార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు అవార్డు పొందిన శ్రీవాణిని అభినందించారు



# ప్రవేట్,కార్పోరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

జిల్లాలో ఉన్న గ్రామాలకు బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలి గ్రామాలలో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టండి
జిల్లాలో ఉన్న బస్ డిపో ల సమస్యలు పరిష్కరించాలి జిల్లాలో బస్ డిపోలకు కొత్త బస్సులు ఇవ్వాలి
ప్రజా గొంతుక సెప్టెంబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం లో ప్రగతిశీల మహిళా సంఘం,ప్రగతిశీల యువజన సంఘాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల ఉమ్మడి సమావేశం ములకలపల్లి మండలంలో ముకమామిడి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం వై సావిత్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కచ్చెల కల్పన,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ రెండు సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అన్ని ప్రవేట్,కార్పోరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడి ని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని. మెడికల్ మాఫియాను అరికట్టాలని. జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. పేద ప్రజలను ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ లో వైద్యం కోసం వెళితే లేనిపోని టెస్టుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,ఈ దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలనీ జిల్లా వ్యాప్తంగా దశలవారిగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వ హాస్పటల్లో బలోపేతం చెయ్యాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించే డీఎంహెచ్వో లకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో డ్రగ్స్,గంజాయి మహమ్మరి విస్తరించి యువత డ్రగ్స్ గంజాయి కి బానిసలై చెడు చెడు మార్గాల నడుస్తు కుటుంబాలను నాశనం చేస్తున్నారు అని వాటిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏజెన్సీ గ్రామాలలో బస్సు సర్వీసులు నడపాలని. అనేక గ్రామాలకు పల్లె వెలుగు నడిపే అవకాశం ఉంది,ఇతర జిల్లాలకు ప్రాంతాలకు వెళ్లాలంటే కొత్తగూడెం తరలి వెళ్లి బస్సు ఎక్కాలని,దీనితో ఉద్యోగస్తులు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బస్సు డిపోలో మెకానికులు లేరు,జిల్లా వ్యాప్తంగా కేటాయించిన పాత బస్సులు తీసి వేసి వాటి స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలి కండిషన్ లేని,సెల్ఫ్ కాని కండిషన్ లేకుండా ఉన్న బస్సులను తొలగించాలనీ,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా బస్ డిపోలకు కొత్త బస్సులను కేటాయించాలి,బస్ డిపోలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా బస్సు డిపోలలో డిపో మేనేజర్లకు వినతి పత్రాలు అందజేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కొమరం ముతక్క నుప సరోజిని కంగాల భూలక్ష్మి కల్లూరి పద్మ గోకినపల్లి గంగ, సున్నం రాజులు సాయం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుందని అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు. డా. సర్వేపల్లి రాధా కృష్ణ జన్మ దినం అయిన సెప్టెంబర్ 5 గురువారం రోజు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధ కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హోదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనకు తాను సంస్కరించుకొని సమాజ పురోభివృద్ధికి పాటు పడే విధంగా ఉత్తమ వ్యక్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లోచదువుకుంటున్నారని అందులో కేవలం 22 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యాదిస్తున్నారని మిగిలిన వారంతా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేసి అరకొర చదువులు చెబుతుంటే .. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తనకు వచ్చే 10 కోట్ల బడ్జెట్ తో పాటు సి.ఎస్.ఆర్ ఫండ్ సైతం విద్య, వైద్యానికే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని చేస్తున్నాం కాబట్టి ఉపాధ్యాయులు నిబద్ధత పని చేసి నాన్యమైన విద్యను బోధించాలనీ కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులకు ప్రేరణ కల్పించాల్సిందిగా సూచించారు. మధ్యతరగతి కుటుంబంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాలయాల్లో పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాధ్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్ళాలని తద్వారా తమ మనస్సుకు విశ్రాంతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్ లో అయిన ఆయన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణనీ స్ఫూర్తిగా తీసుకోవాలని తమవృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలుతమఉపాధ్యాయులను అనుకరిస్తారని అందువల్ల ఉపాధ్యాయులు ఉత్తములుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాను విద్యలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల నుండి సమాజం ఎంతో ఆశిస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. తమ గురుతర బాధ్యతలను విస్మరించకుండా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని విద్యార్థులకు పాఠాలు భట్టీ పట్టేవిధంగా కాకుండా అర్థం అయ్యే విధంగా బోధించాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారని ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యులదేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమోటోలతో సన్మానం చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మోటివేటర్ భాస్కర్ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి 9 క్యారెట్ల బంగారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రస్తుతం బంగారం ధరలు రూ. 70 వేలకు అటూఇటుగా కొనసాగుతున్నాయి. దీంతో అటువైపు చూడాలంటేనే మగువలు భయపడుతున్నారు. అంతేకాదు, బంగారం చోరీలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో, నగలు వేసుకుని బయటకు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. దీంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇకపై 9 కేరెట్ల బంగారాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు బంగారు నగల వ్యాపారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు కేంద్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ప్రకారం 2021తో పోలిస్తే 2022లో దేశంలో గొలుసు దొంగతనాలు 32.54 శాతం పెరిగాయి. దీంతో నగలు వేసుకుని దొంగలకు ముట్టజెప్పడం దేనికన్న ఆలోచనతో చవక బంగారంపై మహిళలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం 9 క్యారెట్ల బంగారం తీసుకొచ్చే యోచనలో ఉన్నట్టు తెలిసింది. 9 కేరెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 20 వేల నుంచి రూ. 30 వేల మధ్య ఉండే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ బంగారంపైనా దాని నాణ్యతలను ధ్రువీకరించే హాల్‌మార్క్ ఉంటుంది.



## డిజిటల్ విజ్ఞానంలోనూ గురువే కీలకం...

– ఘనంగా గురువుల దినోత్సవం
ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :



భీమదేవరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ గురువులను ఘనంగా సన్మానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళు లర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ,,విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడినప్పుడే ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని గురువుల సహాయంతో విజయం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులను నూలుతో నేసిన టవల్స్ తో సన్మానించారు. చేనేతను ప్రోత్సహించాలని లక్ష్యంతో విద్యార్థులు ఈ చర్యకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీకాంత్, ప్రదీప్, సుధారాణి, రాజేంద్రం, శ్రీనివాసరెడ్డి, మహంకాళి, రామకృష్ణారెడ్డి, ఎల్లయ్య, దుర్గయ్య ,ఉమారాణి మరియు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సమస్యలపై చర్చిస్తున్న రాష్ట్ర కమిటీ

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్

హైదరాబాద్ సెప్టెంబర్ 5.అల్వాల్ ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలను విస్మరించవద్దని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు గురువారం అల్వాల్ లోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలపై అమలు చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అలాగే ఈనెల 27న సికింద్రాబాద్. లోని హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి. గగన్ కుమార్ జానకి రెడ్డి. భాస్కర్ ఇంద్ర కుమార్. తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యలపై మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు  కు స్థానిక సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది.

1. మార్కండేయ దేవాలయం నుండి తాళ్ల సింగారం రోడ్డు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం గురించి,
2. ఆర్డిఓ ఆఫీస్ దగ్గర కల్వర్టు నిర్మాణం గురించి,
3. ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర డ్రైనేజీ నిర్మాణం గురించి,
4. హనుమాన్ నగర్ మెయిన్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణం గురించి,
5. తంగడపల్లి ముత్యాలమ్మ గుడి కల్వర్టు దగ్గర సిసి గురించి,
6. ఈఎస్ఐ హాస్పిటల్ కాలనీ ఏరియాలో వర్షపు నీరు తొలగింపు గురించి, 7. ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వరకు వీధి దీపాల ఏర్పాటు మరియు  రోడ్డు నిర్మాణం గురించి  సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అనంతరం దీని మీద సానుకూలంగా స్పందించిన చైర్మన్  ప్రాధాన్యత క్రమంలో 15 రోజుల నుండి నెల రోజుల వ్యవధిలో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కు కొత్తగా వచ్చిన కమిషనర్ నరసింహ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ ఆలే నాగరాజు, జిల్లా కార్యదర్శి ఆలే చిరంజీవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య, నల్ల శివప్రసాద్,  ఉప్మాగుల నాగరాజు, తూర్పునూరు లక్ష్మణ్, దిండు భాస్కర్, పబ్బు వంశీ, గోశిక ధనుంజయ, బత్తుల రాజశేఖర్, చిన్నగోని శివప్రసాద్, దూసరి శివ సాయి, కంచర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ సేవలు మరువలేనివి

కేజీబీవీ ప్రత్యేకధికారి దేవికిషన్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేకధికారి దేవికిషన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవం గురించి పిల్లలకు పాఠశాల ప్రిన్సిపాల్ దేవికిషన్ తెలియజేశారు.రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతి వరకు అంచలంచలుగా ఉన్నత శిఖరాలకు ఎదిగారని కొనియాడారు.మీరు కూడా జీవితంలో రాధాకృష్ణని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భావి ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో ముందుకు కదలాలి

ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




భావి ఉపాధ్యాయులుగా వెళ్లే మీరంతా వృత్తి నిబద్ధతతో విద్యార్థులను క్రమశిక్షణపరులుగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు కొనసాగాలని ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటి బిఈడి  డిఈడి ఛాత్రోపాధ్యాయుల వార్షిక సమ్మేళనం వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొదట మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి దాసరి మనోహర్ రెడ్డి పుష్ప గుచ్చాలు సమర్పించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు రెండు సంవత్సరాలుగా ఒక కఠోరమైనటువంటి దీక్షతో ప్రయోగాత్మకమైనటువంటి బోధనలో రాణించారని ఇప్పుడు శిక్షణ కాలాన్ని పూర్తిచేసుకుని ఆయా విద్యాసంస్థల్లోకి అడుగుపెట్టబోతున్న మీరు మంచి విద్యార్థులను ఈ దేశానికి అందించాలని వారు పేర్కొన్నారు గత 22 ఏళ్లుగా బీఈడీ కళాశాల తెలుగు పండిట్ కళాశాల డీఎడ్ క ళాశాల వేలాదిమంది ఛాత్రోపాధ్యాయులను తీర్చిదిద్దారని వేలాదిమంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా రాణించారని వారి యొక్క క్రమశిక్షణ ఇక్కడి విద్యాసంస్థ నేర్పినటువంటి విషయాన్ని మర్చిపోరాదని పేర్కొన్నారు.. క్రమశిక్షణకు మారుపేరు అని అందులో మహిళలు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులుగా రాసినవి ఇది అభినందించేదట పరిణామమని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో  బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్లు రజనీ బుర్ర తిరుపతి హరి రెడ్డమ్మ దిలీప్ శర్మ మధుకర్ గోపి తిరుపతి రమేష్ సుజాత అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



మెనూ ప్రకారం  విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు  విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు వసతి గృహ  ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు  తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో భారీ నిర్మాణాలను అరికట్టాలి

తాసిల్దార్ కు ఏ వి ఎస్ పి వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం ములకపాడు



పంచాయతీలలో ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి చేపడుతున్న భారీ నిర్మాణాలను అరికట్టాలని గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సోందే. మల్లు దొర... తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోందే మల్లు దొర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఇటువంటి భారీ నిర్మాణాలు చేపట్టడం వల్ల ఏజెన్సీ ప్రాంతం మైదాన ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. లక్ష్మీనగరం శివారు ప్రాంతంలోనిర్మిస్తున్న భారీ నిర్మాణానికి పంచాయతీ అనుమతులు లేవని, ఇటువంటి నిర్మాణాలపై అరికట్టకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కారం గోపాలరావు, గోవిందరావు, బాలకృష్ణ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




జిల్లా పరిషత్ పైడిమడుగు ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 5,సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.వివిధ తరగతుల విద్యార్థులు, వివిధ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమల్ల ఆనంద్  మాట్లాడుతూ చదువు నేర్చుకునే విద్యార్థులు భయము ,భక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు సాధించి ,తల్లిదండ్రులకు, టీచర్లకు ,గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత పౌరులుగా ఎదగాలని, అదేవిధంగా ప్రతి విద్యార్థి పర్యావరణ రక్షణకు కట్టుబడే విధంగా వచ్చే వినాయక చవితి వేడుకలకు మట్టి వినాయకులను పూజించి పర్యావరణ రక్షణకు ముందుండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వమాత మధర్ థెరిస్సా 27వ వర్ధంతి

కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘన నివాళులు
ప్రజా గొంతుక సెప్టెంబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



పాల్వంచ బస్ స్టాండ్ దగ్గర గల ప్రాజెక్టు హాస్టల్ నందు గల విశ్వమాత మధర్ థెరిస్సా గారి విగ్రహానికి పూలమాల వేసి 27వ వర్ధంతి నీ ఘన నివాళులు అర్పించి మధర్ థెరిస్సా గురించి కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ.మధర్ థెరిస్సా సేవాలు చిరస్మరణీయం అని ఆమె చేసిన సేవాలు వెల కట్టలేనివాని,నిరాశ్రయులు,అభాగ్యులు,కాడు పెదలు కుష్ట రోగులు క్షతగ్రాస్తులు,క్షయ వ్యాధి వారు,అనాధ పిల్లపై ఆమె చూపించిన ప్రేమ మరువ లేని వాని,మధర్ థెరిస్సా తన యవజ్జీవితన్నీ పెద ప్రజల శ్రేయస్సు కోసం పెద ప్రజల కోసం కృషి చేసిన మహనీయురాలు మధర్ థెరిస్సా అని,విశ్వమాత గా పేరు తెచ్చుకున్న ఏకైక మహిళా మధర్ థెరిస్సా గారికే సొంతం అని,మధర్ థెరిస్సా భారతరత్న అవార్డు గ్రహీత,నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నరు అని కటుకూరి శేఖర్ బాబు మాట్లడినారు.మధర్ థెరిస్సా గారి 27వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన వారిలో కటుకూరి వేంకటేశ్వర్లు,కిన్నెర శిరోమణి,విజయ,బానోతు లీల,అలివేలు,కాకటి రాములు,జర్పాల మాంగ్య,వేల్పుల నవీన్ కుమార్, గట్టిగుండే అజయ్ కుమార్,నెలమ్రి సురేష్,సగుర్తి కోటేశ్వర రావు,కనకం ప్రసాదు,మేషపోగు జీవన్ కుమార్,ఇసనపల్లి వంశీ,తెల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో తక్షణమే స్పందించిన అధికారులు...

దస్తుతో మరమ్మత్తులు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులు... త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణం చేపడతాం... ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన కల్లూరు లో లెవెల్ వంతెనను బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరగా వెంటనే స్పందించిన అధికారులు గురువారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు దస్తుతో మరమ్మతులు చేపట్టారు త్వరలోనే సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు రమేష్ సలీం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రసూల్ కాంగ్రెస్ నాయకులు ధననీ లక్ష్మణ్ సంకే రమేష్ దొమ్మటి భూమయ్య కొమరయ్య సంకే రాజు నర్సయ్య గంగాధర్ చెక్కల్ల శ్రీను నారాయణ కల్లూరు సర్వరాజు పల్లి గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత ఆరోపణలు మానుకోండి

వ్యక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతే ఎంతటికైనా సిద్ధమే.
వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ..
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

వనపర్తి: తన ఉనికి కాపాడుకోవడానికి తప్పడు మెసేజ్ లు పెడుతే ఎంతటి వారినైనా వదలి పెట్టమని వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు అంబటి స్వామి హెచ్చరించారు. గురువారం వనపర్తి పట్టణంలో  ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ  వ్యక్తిగతంగా మాకు ఎవరు వ్యతిరేకం కాదని  ఆయన స్పష్టం చేశారు. ఎవరినైనా వ్యక్తిగత మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతే మన్నించేదే లేదన్నారు. జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో అవకతవకలు తరిగిన విషయం అందరికి విదతమే నన్నారు. నోరును అదుపులో పెట్టు కొని మాట్లాడుతే గౌరవం ఉంటందని ఆయన చెప్పారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తగిన మూల్యం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో  ,  కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ద్యారపోగు రవి  ప్రసాద్, కాటేపాగ ఉస్సేన్, సీనియర్ జర్నలిస్టు దశరథం, ఉపాధ్యక్షులు అంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సిరిగిరి శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలోనీ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులతో స్కూల్ టీచర్ ఎలా ఉండాలి అనేదానిపై విద్యార్థినీ విద్యార్థులు అందరికీ అవగాహన చేయడం జరిగిందని, ఉపాధ్యాయుడి విద్యతోనీ విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా శాస్త్రవేత్తలుగా వివిధ రంగాల్లో ఉన్నత  ఉన్నత స్థానంలో ఉండాలంటే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్  వనతడుపుల అంజయ్య తెలియజేశారు.  అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి, ఉపాధ్యాయులు  మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ లతా రమేష్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం



గోపాల్ పెట్:- మండలంలో తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జనగా జానకి (26) భర్త రాములు వీరికి ఇద్దరు సంతానం తేది 26/08/2024 రోజు కూలి పనికి వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదు అని గోపాల్పేట్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఆమె భర్త రాములు ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకున్న ఎస్సై హరిప్రసాద్ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి సేవలు అమూల్యం...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి లోని మాతా శిశు ఆసుపత్రి సేవలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .గురువారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో ఇటీవల సిజేరియన్ ఆపరేషన్లు సక్రమంగా జరిపి తల్లి బిడ్డ ప్రాణాలు రక్షించడంలో డాక్టర్ల పాత్ర చాలా అమూల్యమైనదని అన్నారు. దొంగతుర్తి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన మౌనిక భర్త సంపత్ కుమార్ ఆగస్టు 24వ తేదీన పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో రక్తకణాలు 70 వేల తో అడ్మిట్ అవగా పేషెంట్ కు కావలసిన అన్ని జాగ్రత్తలు ప్లేట్లెట్స్ మరియు ప్లాస్మా ట్రాన్స్ ఫ్యూజ్ చేసి 25 వ తేదీన ఆపరేషన్ చేయడం జరిగిందని ఈ ఆపరేషన్ లో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. అలాగే పెద్దపల్లి కి చెందిన సయ్యద్ చాందిని భర్త యాకోబుద్ధిన్ క్లిష్ట పరిస్థితులలో ఆపరేషన్ చేసినప్పుడు తీవ్ర రక్తస్రావం జరిగిందని దీంతో వెంటనే డాక్టర్ల బృందం అప్రమత్తమై మూడు యూనిట్ల బ్లడ్ పేషెంట్ కు అందించారని మరియు పేషెంట్ తెల్ల రక్త కణాలు 30 వేల స్థాయికి చేరి ప్రమాదకరంగా ఉన్నప్పుడు మాతా శిశు వైద్యులు అందరూ ఒక టీం గా ఏర్పడి పేషంట్ కి సెప్సిస్ తగ్గించడం జరిగిందని దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. మరియు మేడే స్వాతి గ్రామం గంగారం హైబీపీతో ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా 9 నెలల కాన్పుతో ఈ పేషెంట్ కి హై రిస్క్ ఉన్నందున తగిన చికిత్స చేసి ఆపరేషన్ చేశారని స్వాతికి 4.6 కేజీల బిడ్డ జన్మించడం విశేషమని ఈ మూడు ఆపరేషన్లు విజయవంతంగా జరిగించిన మాతా శిశు ఆసుపత్రి డాక్టర్లను, డి. సి.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీధర్, డిఎంహెచ్వో డా.ప్రమోద్ కుమార్ ను కోయ శ్రీహర్ష అభినందించారు.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.లిఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్మరించుకుంటూ.ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.మరియు తమ అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు గురువులు నేర్పే విద్యా బుద్దులతో భవిష్యత్తులో గొప్పగా ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు గొప్ప పేరు తెచ్చిపెట్టేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# అక్షరాలతో పాటు ఆనందాన్ని పంచాలి

ప్రతి ఉపాధ్యాయుడు నూతన బోధన పద్ధలతో బోధించాలిలి ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ పాతకాలపు ఉపాధ్యాయులు లాగా చదువు చెప్పే రోజులు పోయాయని నేడు కాలానుగుణంగా బోధనా పద్ధతిలో చాలా మార్పులు వచ్చాయని విద్యార్థులకు అక్షరాలు నేర్పడంతో పాటు ఆనందాన్ని పంచాలని ఆటపాటలతో చదువు చెప్పాలని, పాఠ్య పుస్తకాల్లోని జ్ఞానాన్ని కాకుండా సమాజంలోని మంచి చెడులను విశ్లేషించి సమాజ హితమైనటువంటి భావాలను విద్యార్థుల్లో పెంపొందించాలనిఆయన అన్నారు.ఒక్కమాటలో చెప్పాలంటే,ఉపాధ్యాయులు అనేవారు తన జీవితాన్ని నిరంతర విద్యార్థిగా కొనసాగించాలని ఆయన అన్నారు. -దేశం మొత్తంలో ఒకే రకమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులు రాజకీయ వ్యవస్థలను మార్చాలి కానీ, రాజకీయ నాయకులలా ప్రవర్తించకూడదని, పరోక్షంగా రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని, ప్రైవేటు, ప్రభుత్వ వ్యత్యాసం లేకుండా విద్యా బోధన జరగాలని ప్రైవేటు ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటుగా ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అవార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## సాయి జీనియస్ హై స్కూల్లో టీచర్స్ డే వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చిన్నారులు ఉత్సాహంగా టీచర్స్ బాధ్యతలు నిర్వహించారు. దీనిలో భాగంగా 98 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాయి జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ టీచరుగా ప్రారంభించిన సర్వపల్లి రాధాకృష్ణ దేశంలో అత్యున్నతమైన పదవి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి పదలను నిర్వహించారని పిల్లలకు తెలియజేశారు. నేటి కార్యక్రమంలో విద్యార్థులు టీచర్గా నిర్వహించిన తమ అనుభవాన్ని పంచుకున్నారు. తదుపరి విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్ ప్రిన్సిపల్ చౌకి సుధా మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క సమావేశానికి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు హాజరైనారు. గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల్ జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని ప్రజలకు గ్రామీణ వైద్యుల సేవలు అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల మండల కమిటీ అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలోని వాడలలోని ఇండ్లలో నీటి శుభ్రతను పాటించాలని మురుగునీటిని ఉంచకుండా చూసుకోవాలని తొట్లలో టైర్లలో నీటి నిల్వను ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను ఆయన కోరారు. అపరి పరిశుభ్రత పరిసరాల వల్ల,మురికినీటి గుంటల నీటి నిలువ వల్ల, డ్రైనేజీ సరింగా లేకపోయినట్లయితే అక్కడ దోమలు నివాసం ఏర్పరచుకొని దోమల వ్యాప్తి వల్ల టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ డయేరియా వచ్చే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అందుకనే ప్రజలందరూ కూడా పరిశుభ్రతను పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం లేకుండా ఇండ్ల చుట్టూ ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య చౌటుప్పల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు పసుల యాదయ్య గంగాపురం సత్యనారాయణ నిమ్మల యాదగిరి ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్, సహాయ కార్యదర్శి గట్టు మల్లేష్ గౌరవ సలహాదారులు ,కందగట్ల నరసింహ కొంగరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం::ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గణపాక సుధాకర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 5: ఉపధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని, గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో, ఎంపీపీస్ (ఈస్ట్ )పాఠశాల యందు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు , తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఆదిమూల వెంకటేష్,చిగురు మహేందర్ అనే ఉపాధ్యాయులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ ముఖ్య అతిధిగా వచ్చి ఉపాధ్యాయులను గురుపుజోత్సవం రోజున, సర్వేపల్లి రాధకృష్ణన్ గారి పుట్టినరోజు సందర్భంగా వారికీ శాల్వతో సత్కరించి, విద్యార్థిని, విద్యార్థులకు ఈ సందర్భంగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఏరాజర్స్, చక్కట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని, వారు బడుగు, బలహీన ప్రజలకు వివిధ రంగాలలో ఉపయోగపడాలని రాబోయే భావితరాలకు దిక్సూచిగా నిలవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుకొండ ప్రకాష్, మాజీ అధ్యక్షులు పెద్దాపురం మొగిలి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనీల్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బోనగాని సారయ్య గౌడ్,సీనియర్ నాయకులు పోశాల రాజకుమార్, వత్సవాయి సారయ్య గౌడ్, యూత్ నాయకులు వికాస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా తొగర్రాయి గ్రామం లో బ్రిడ్జి పునరుద్ధరణ పనులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపే:ట కోదాడ



మండలం తొగర్రాయి గ్రామం లో కొత్తూరు నుంచి పాత్తూరు మధ్యలో ఉన్న వాగు పై వరద వల్ల బ్రిడ్జి, రోడ్డు తెగడటంతో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఆదేశం మేరకు మాజీ ఎంపిటిసి లిక్కి వెంకటయ్య గుర్వమ్మ ఆధ్వర్యంలో, మదన్ మోహన్ రావు సహకారంతో రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా గురువారం సాయంత్రం వరకు పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల గ్రామం లో ప్రజలు ఇల్లులు కోల్పోయారని, బియ్యం, వడ్లు, ఎరువులు తడిచాయని, సామాగ్రి కోల్పోయారని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి ఆదేశానుసరం ప్రజలు,పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడకుండా మదన్ మోహన్ గారి సహాయం తో రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేశామని తెలిపారు.అలాగే బుధవారం కలెక్టర్ గారి ఆదేశంతో ప్రభుత్వం వారు తొగర్రాయి గ్రామం లో భోజన సదుపాయం ఏర్పాటు చేసారని, నిత్యావసర సరుకులు అందజేసినారని అలాగే వరద వచ్చినప్పటి నుండి మా గ్రామం గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకుంటు పునరుద్దరణ పనులు చేపట్టెందుకు కృషి చేస్తున్నా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి, పంచాయతీ అధికారులకు, వైద్య సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జడ వెంకటేష్, బాలే బోయిన రామారావు,మిరియాల హరీష్, కిన్నెర బిక్షం, మహేష్ బాల బోయిన లక్ష్మయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బొగ్గుగని కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు యూనియన్ కొమురయ్యలి



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కార్మిక మహానేత, హక్కుల సాధనకర్త , బొగ్గు గని కార్మికుల జన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య 28వ వర్ధంతి సభను గురువారం కొత్తగూడెం ఏరియా వీ కే వర్క్ షాప్ లో ఘనంగా నిర్వహించారు.వి కె వర్క్ షాప్ పిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ లకు అతీతంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్లు సందేబోయిన శ్రీనివాస్ , గుమ్మడి వీరన్న పాల్గొనగా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రజాక్ అతిథిగా పాల్గొన్నారు. వర్క్ షాప్ సీనియర్ కార్మికుడు కల్లెపల్లి లింగయ్య యూనియన్ కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా ఏఐటీయూసీ పిట్ కమిటీ సభ్యులతో పాటు యూనియన్ లకు అతీతంగా కార్మికులు అందరూ కలిసి కార్మిక మహానేత కొమురయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు మాట్లాడుతూ కొమరయ్య ఆనాడు బొగ్గుగని కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి అరెస్టు లు అయి జైలు శిక్ష అనుభించాల్సి వచ్చిందన్నారు. సింగరేణి లో అనేక కార్మిక హక్కులు సాధించి చిరస్థాయిగా నిలిచిన అమరజీవి కామ్రేడ్ యూనియన్ కొమరయ్య గారు అన్నారు. ఐఎన్టియుసీ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ రజాక్ మాట్లాడుతూ నిరంతరం కార్మిక సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన యూనియన్ కొమరయ్య జీవితాంతం కార్మికుల హక్కుల కోసం కృషి చేసి బడుగు బలహీనవర్గాలకు పేద ప్రజలకు సేవ చేయడం కోసం శాసనసభ్యుడిగా కూడా పోటీ చేశారన్నారు. ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కొమరయ్య లేనిదే సింగరేణి లేదు అని సింగరేణి కార్మికులకు పెన్షన్ కోసం సమరశీల పోరాటాలతో పెన్షన్ సాధించి , వేజ్ బోర్డు లో శాశ్వత సభ్యులుగా గా ఉండి కెడర్ స్కీమ్, అలవెన్స్ లు, ఎల్ టీ సీ, ఎల్ ఎల్ టీ సీ,అదనపు కాటగరీ వంటి అనేక హక్కులు సాధించి చివరకు కార్మిక సమస్యల మీద చర్చిస్తూనే గుండెపోటుకు గురై కార్మికుల కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి కామ్రేడ్ యూనియన్ కొమరయ్య అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కమిటీ సభ్యులు గౌరీ వరప్రసాద్, ఆది రాజేందర్, గుమ్మడి మురళీ, మునిగాల మనోజ్ , జి వీ ఎల్ శ్రీనివాస్,ఐ ఎన్ టి యు సీ నాయకులు మరియు సెక్షన్ ఇంచార్జీలు, కార్మికులు యకుబుద్దీన్, కృష్ణ, అశోక్, ఐమాన్స్,కిరణ్ కుమార్,గోపాల్ , పీ ఆర్ సీ రెడ్డి , పద్మావతి, శ్రీనివాస్,రమేష్,శ్రీకాంత్, సత్యనారాయణ, సారా సమ్మయ్య,బాబాదీన్, అజ్గర్ ఆలి, వెంకటేశ్వర్లు,పరశురాములు, రాజయ్య,బాలరాజు తదితర కార్మికులు అప్రెంటిస్ ట్రెయినీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# ఘనంగా ట్రినిటీ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ఈ రోజు డాక్టర్ సర్వ పల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా చేశారు ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయ దినోత్సవం తెలిపారు మరియు స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వా పరిపాలన దినోత్సవం కూడా చేశారు విద్యార్థులు ఉపాధ్యాయులు వేషధారణ చేసి విద్యార్థులకు పాఠాలు బోధించారు మరియు జిల్లా కలెక్టర్ విద్యాశాఖ మంత్రి మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారిగా అనుకరణ చేసి విద్యార్థులకు అనుభవాలు తెలియజేశారు విద్యార్థులను చైర్మన్ కెవిపి కృష్ణారావు మరియు డైరెక్టర్ ప్రిన్సిపాల్ మంజుల అభినందించారు ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



పరిగి పట్టణంలో కే ఏ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయులు, మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు, సర్వేపల్లి రాధాకృష్ణన్ పిల్లలకు బోధించిన జ్ఞాపకాలను వారు తెలియజేశారు. తల్లి తండ్రి తరువాత గురువే దేవుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. దోమ ఎంపీడీవో మహేష్ బాబు. దోమ మాజీ ఎంపీపీ అనసూయమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ గురువులు మీ రండి





ఉట్టి ఉట్టిగా మాటలు చెప్పే బాబాగురువులు కారండి బాలల పాలన మీ దండి బంగారు భవిష్యత్తు ఇవ్వండి బాలల లాలన మీ దండి బాపూజీ బాటన నడపండి బెత్తం పట్టే హక్కే మీది బాటలు చూపే బాధ్యత మీది పాఠాలెన్నో నేర్పండి నేతాజీ బాటన నడపండి చల్లని దీవెనలు ఇవ్వండి చాచాజీలుగా మారండి వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక గంగవరం రామకృష్ణారెడ్డి జీవశాస్త్ర ఉపాధ్యాయులు

# ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు



శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతారని అన్నారు. దేశ భవిష్యత్తు, ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేస్తూ వారు ఉన్నత స్థాయికి చేరితే ఆనందపడతారని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పి, జనార్ధన్ రెడ్డి, డైరెక్టర్ అనిల్ కుమార్, అధ్యాపకులు, శ్రీనివాస్ రెడ్డి, జె, వెంకటరెడ్డి, ఉయ్యాల నరసయ్య, వెంకట్, మల్సూర్, రవళి, సంతోషి, కవిత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల దినోత్సవం చిన్న వార్వాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 5




మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగిందిసర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5వ తారీఖున తమిళనాడు రాష్ట్రంలోని తిరుత్తని లో సర్వేపల్లి వీరస్వామి సీతమ్మ దంపతులకు జన్మించాడు అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండోవాడు అతని కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామం చెందినది అతని బాల్య జీవితం తిరుత్తని తిరుపతిలో గడిపారు అతని తండ్రి స్థానిక జమిందార్ సేవలో సబర్డినేట్ రెవెన్యూ అధికారి అతని ప్రాథమిక విద్యా తిరుత్తని లోని కెవి హైస్కూల్లో సాగింది 1896లో ఆయన తిరుపతిలోని హెనుమాన్ బరువు ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాల తర్వాత బాలాజీ పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడు మద్రాస్ విశ్వవిద్యాయంలో 1907లో పట్టభద్రుడయ్యాడు రాధాకృష్ణన్ తాను విద్యాభ్యాసంలో ఎంచుకునే విషయాల కంటే యాదృచ్ఛికంగా తత్వశాస్త్రాన్ని అభ్యసించాడు 1954లో భారత దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న మరియు 1963 లో బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ గౌరవ సభ్యత్వం పొందారు ఇతను భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేయడం జరిగింది ఉపాధ్యాయుల అంకితభావాన్ని కృషిని కూడా ఈరోజు గౌరవిస్తుంది విద్యార్థులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేసే అవకాశం ఈరోజు వారికి దక్కుతుంది ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండేలా చూసేందుకు కూడా ఈ ప్రత్యేక దినోత్సవం ఉపయోగపడుతుంది అదేవిధంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కూడా అణగారిన వర్గాల కోసం ఎంతో శ్రమించి విద్యను చెప్పడం జరిగింది మహనీయుల యొక్క జీవితాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి. విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను పూలదండలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య కె.వెంకటయ్య కె.తుకారాం విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీలుఅభివృద్ధి,చెందితేనే డిసిసిబి మరింత వృద్ధి.

డిసిసిబి నూతనచైర్మన్ మామిళ్ళపల్లివిష్ణువర్ధన్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.



గ్రామీణప్రాంతాల్లోనిరైతులకు ప్రాథమిక వ్యవసాయ సంఘాలే అన్నిరకాలుగాసహకారిగా ఉంటాయని డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిఅన్నారు. గురువారంనాడుఅలంపూర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శిలు, బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం కు ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ,సందర్భంగామామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతోమాట్లాడుతూ,జోగులాంబగద్వాల జిల్లాలోనిరైతులుఆహార ధాన్యాలతోపాటువాణిజ్య పంటలు కూడా బాగా పండిస్తారని, కానీ ఏబ్యాంకుకూడాఎక్కువ స్థాయిలో పంటరుణాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకేప్రాథమికవ్యవసాయ సంఘాల ద్వారా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి ఒక్క ఎకరానికి వాణిజ్య పంట వేస్తే రూ 60 వేల దాకా పంట రుణం ఇచ్చే అవకాశం ఉందని, అంతేగాక పౌల్ట్రీ బర్రెలు, గొర్రెలు తదితర స్కీములకూడా దీర్ఘకాలిక రుణాలు కింద పరిమితి లేని రుణం అందజేస్తామనీ ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతరైతులకు తమపిల్లలఉన్నతచదువులకుఎడ్యుకేషన్,లోన్ కావాలంటే,వాణిజ బ్యాంకులు సవాలక్ష కండిషన్లుపెడతాయని,కానీ తమ డీసీసీబీ బ్యాంకు ద్వారా వారి పొలాన్ని (మార్టిగేజ్) చేయించి రూ 25 లక్షల వరకు ఇస్తామనిఆయన అన్నారు.

అలాగేగ్రామీణప్రాంతాల్లోరైతులుగృహనిర్మాణం చేయాల్సిస్తే వారి భూమి తనఖాతో పది లక్షల వరకు రూరల్ హౌసింగ్,స్కీంకిందరుణంఅందజేస్తామన్నారు. కర్షకమిత్ర పథకం కింద (ఐదు) ఎకరాల వరకు భూమిని మార్ట్ గేజ్ చేసుకుని (పది) లక్షల రూపాయల వరకు రుణ సాయంఅందిస్తామన్నారు. ఈ,కార్యక్రమంలోడిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా పిఏసిఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి, డిసిసిబి జనరల్ మేనేజర్ పురుషోత్తం రావు, డీజీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎంలు శ్రీనివాస్, రమేష్, జిల్లాలోని 10 సింగిల్ విండో చైర్మన్లు, బ్యాంకు మేనేజర్లు,సూపర్వైజర్లు, సహకార సంఘాల కార్యదర్శులు,సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గురుపూజోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా నిర్వహించే

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు నిర్వహించబడినవి ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి ని అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు . అదేవిధంగా విద్యార్థులచే నిర్వహించబడిన స్వపరిపాలన దినోత్సవం లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు నిర్వహించి ఒకరోజు పాఠశాలను నిర్వహించారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు

# ములుగు బిట్స్ ప్రైమరీ స్కూల్లోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 5: ములుగు జిల్లా కేంద్రంలో, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని, బిట్స్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు, వివిధ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, చదువు నేర్చుకునే విద్యార్థులు భయము ,భక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు సాధించి ,తల్లి దండ్రులకు, టీచర్లకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత పౌరులుగా ఎదగాలని, అదే విధంగా ప్రతి విద్యార్థి పర్యావరణ రక్షణకు కట్టుబడే విధంగా వినాయక చవితి వేడుకలకు మట్టి వినాయకుల ను పూజించి, పర్యావరణ రక్షణకు ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత మేడం, ఉపాధ్యాయులు సుష్మ, తాజ్ నిషాబేగం, కవ్వంపల్లి స్వప్న, గీత, వాణి, సోనియా, సంధ్య, స్వర్ణలత, సౌజన్య, మానస, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో ఉపాధ్యాయుల

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు .

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 5 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జార్జి రెడ్డి బ్రదర్ అభిలాష్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందించేలా విద్యార్థిని విద్యార్థులు చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా " టీచర్ 2.0" అనే పుస్తకమును ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బహూకరించారు.

ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జార్జి రెడ్డి మరియు బ్రదర్ అభిలాష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవ వేడుకలు..




ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల పరిధి, మరికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి (గురుపూజోస్తావ) సందర్భంగా మరికల్ పాఠశాల జిహెచ్ఎం సర్వమంగళ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో కు పూల మాల వేసి జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు కుటుంబానికి

# ఆర్థిక సహాయం

**మరో కుటుంబానికి అండగా నిలిచిన పోతుల రాములు యాదవ్**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి పోతుల రాములు యాదవ్ అండగా నిలిచారు. జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన బోడ ఈరమ్మ మరణించడంతో ఆ కుటుంబానికి 5000 రూపాయలను సహాయంగా గ్రామస్తుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి ఆర్థిక సహాయాన్ని పంపించిన పోతుల రాములు యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు కొక్కలకొండ బాబు,ఈర్ల శివరాములు, బుడిగే రామచంద్రం, బుడిగే రామచంద్ర, శివరాములు, మార్త వెంకటేశం, మార్త రమేష్ ,బోడ వెంకటేశం, వస్పరి నరసింహులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సాయుధ పోరాట స్థూపాల వద్ద వారి కి ఘన నివాళులు

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ .**

**జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు కామ్రేడ్ బెల్లంకొండ రామచంద్రయ్య, మట్టి నర్సయ్య, సాయుధ పోరాట స్థూపాల వద్ద వారి కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డిలు ఘనంగా సన్మానించారు,వారి స్తూపాలకు నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ అమరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అలాగే భూమికోసం ముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం అరాచకాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములు 10 లక్షలు ఎకరాల భూములను గుంజి కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు ,అంతేకాకుండా ఆ పోరాటంలో 4000 మంది అమరులైనారని వారి ఆశయాలను సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు, జనగామ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సాయుధ పోరాట కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ ఆరవ తేదీ నుండి సెప్టెంబర్ 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అలాగే అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు ఆవిష్కరణలు చేయాలని అమరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించాలని సెప్టెంబర్ 10వ తేదీ నాడు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజయేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండకింది బాలనారాయణ, మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్ ,ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బలరాములు, తాడూరి వెంకటమ్మ, తమ్మడపల్లి గ్రామ నాయకులు జేరిపోతుల రవీందర్, కుడుదుల సిద్దయ్య, గోలకొండ రాజయ్య ,అముర బిక్షపతి, అబ్బసాని మల్లయ్య, సుంచు కిష్టయ్య, మానుపాటి నరసింహులు ,మోత్కూరి ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ, బైరగోని జయమ్మ, పయ్యావుల శ్రీలత,కడప లక్ష్మి ,జేరిపోతుల ఇంద్ర బాదం, ఎల్లమ్మ మాచర్ల, మమత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజనం ఏర్పాటు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చున్నపేట మండలంలోని బండ నాగరం ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, గ్రామస్తులు, ఘనంగా నివాళు లర్పించారు చిత్త శుద్ధితో విద్యను బోధించే గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ



శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ నాయకులు చల్ల సత్యలక్ష్మి సురేందర్ రెడ్డి లు విద్యార్థులకు, భోజనం ఏర్పాటు, చేశారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తున్న,చల్లాసత్యలక్ష్మి సురేందర్ రెడ్డిలకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిద్దయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ భరత్ కుమార్,ఉపాధ్యాయులు రాజేందర్, సుజాత, లుదియా, మాదురి వెంకటేష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, అంగన్వాడీ టీచర్ రజిత, అమ్మ కమిటీ చైర్మన్, ఇజ్జగిరి బాలలక్ష్మిమరియు అటెండర్ నర్సింలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.